జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 2 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 276 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# సంక్షేమానికే పెద్దపీట

## పేదలు, యువత, అన్నదాతలే టార్గెట్

## రూ. 50,65,345 కోట్లలో కేంద్ర బడ్జెట్



“

### మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుంది

కేంద్ర బడ్జెట్‌లో 12 లక్షల రూపాయల్లోపు వార్షిక ఆదాయస్తులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2025-26ఆర్థిక సంవత్సరం కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రజల బడ్జెట్, సంస్కరణల బడ్జెట్ అని మోదీ వ్యాఖ్యానించారు. ప్రతీ భారతీయుడి కలలను నెరవేర్చే ఈ పద్దు.. 140 కోట్లమంది ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందన్నారు. ప్రతీసారి బడ్జెట్ ప్రభుత్వ కోషాగారాన్ని నింపడంపై దృష్టిసారిస్తే.. ఈసారి పద్దు మాత్రం ప్రజల జేబులను నింపడానికి, తద్వారా వారి పొదుపును పెంచడానికి ఉద్దేశించిందని మోదీ వివరించారు.

- ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్
- కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా
- వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట
- 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు
- బీమా రంగంలో ఎఫ్‌డీఐ 100 శాతానికి పెంపు
- వచ్చే వారం ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు
- గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు

- వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం
- విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం
- పెట్టుబడిసాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నాం
- చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం

2

*పేదలు, యువత, రైతులు, మహిళల పురోభివద్ధే లక్ష్యంగా కేంద్రం 2025-26 బడ్జెట్‌ను పార్లమెంటు ముందు ఉంచింది. వికసిత్ భారత్ దిశగా సంస్కరణలు కొనసాగిస్తామని చెబుతూనే సంక్షేమానికి పెద్దపీట వేసింది. ఎవరూ ఊహించని విధంగా చరిత్రలో తొలిసారి వేతన జీవులకు 12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపులు కల్పించింది. మొత్తం రూ.50,65,345 కోట్లతో నూతన బడ్జెట్‌ను ప్రతిపాదించింది.*





### బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది

- ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉంది
- ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నది
- కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నది
- కేంద్ర బడ్జెట్‌పై రాహుల్‌గాంధీ విమర్శ

# నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు

- అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- మోటకట్ల గ్రామంలో పెన్షన్ల పంపిణీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఐటీ ఉద్యోగులు, ప్రజలతో చంద్రబాబు ముఖాముఖి
- హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది



**అన్నమయ్య**

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లి మండలం మోటకట్లలో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు వారికి స్వయంగా పెన్షన్ అందించారు. అంతకముందు సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోటకట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెన్షన్ దారులు, ఐటీ ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు. ఒకప్పుడు నేను ఐటీని ప్రమోట్ చేశాను. అప్పుడు ఎవరికీ - మిగతా3లో

# వికసిత్ భారత్ వైపు నడిపించేలా బడ్జెట్

- పవన్ కల్యాణ్ ఇంట్రస్టింగ్ కామెంట్స్
- రైతులు, మహిళలు, మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారు
- రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుంది
- రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోంది



**అమరావతి**

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల చెంతన మన దేశాన్ని నిలపడానికి వికసిత్ భారత్ విజన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మన దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపించేలా ఉందని అన్నారు. రాజకీయ అవసరాల కంటే దేశ ప్రజలే ముఖ్యమనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కనిపించిందని తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా 2025-26 బడ్జెట్‌పై పవన్ కల్యాణ్ స్పందించారు. రైతులు, మహిళలు, - మిగతా3లో



### అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్

- నిర్మలమ్మపై కేంద్ర మంత్రులు, సీఎంల ప్రశంస
- మోదీ ప్రభుత్వ విజన్‌కు బ్లూప్రింట్: అమిత్‌షా
- స్వయంసమృద్ధి భారత్‌కు చేయూత: శివరాజ్
- ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్: గడ్కరి
- అభివృద్ధి భారత్ దిశగా: రాజ్‌నాథ్ సింగ్

# జగన్ ప్రజల్లోకి వస్తారు

- పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి
- ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధం
- ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పెద్దిరెడ్డి పిలుపు
- ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శ
- కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలను జగన్ కొనసాగించారని ప్రశంస

**అమరావతి**



వైసీపీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క వైసీపీ నేత, కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అన్ని వర్గాలతో కలిసి ముందుకు సాగాలని చెప్పారు. పార్టీ గురించి భయపడాల్సిన అవసరం లేదని... ప్రతిపక్షంలో ఉన్నామని నిరాశ చెందవద్దని... మనకు 46 శాతం ఓటింగ్ వచ్చిందని అన్నారు. త్వరలోనే జగన్ ప్రజల్లోకి వస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మీనమేషాలు లెక్క పెడుతున్న కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏపీ మాజీ మంత్రి, వైసీపీ - మిగతా3లో

### మళ్లీ భారీగా ఎన్‌కౌంటర్

- 8 మంది మావోయిస్టులు హతం
- ఈ సంఖ్య మరింత పెరిగవచ్చని భద్రతా దళాలు స్పష్టం
- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ప్రత్యేక కార్యాచరణ



# వారిపై పోస్టులు పెట్టారో జాగ్రత్త..



- వైసీపీకి అనిత హెచ్చరిక
- ఒక వ్యక్తి కొడితే గ్యాంగ్ రేప్ అని వైసీపీ నేతలు అబద్ధపు ప్రచారం చేశారు
- మహిళలతో గంట, అరగంట అన్నవారు వైసీపీలో మంత్రులు అయ్యారని వ్యాఖ్యలు
- నిజం తెలుసుకోకుండా ట్విట్టర్, సోషల్ మీడియాలో మహిళలపై పోస్టులు పెడితే వెంటనే అరెస్టులు ఉంటాయి

**అమరావతి**

వైసీపీ నేతలు మహిళలు అనే సంగతి మర్చిపోయి బాధిత మహిళ కుటుంబాన్ని అవమానపరుస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. - మిగతా3లో

# సంక్షేమానికే పెద్దపీట

**న్యూఢిల్లీ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ. 16,44,936 కోట్లుగా ఉండబోతున్నట్లు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించారు. శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ. 55 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఇది 8వ సారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. 'ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి చర్యలు పది విస్తృత రంగాల్లో ఉన్నాయి. పేదలు, యువత, అన్నదాత, మహిళలపై దృష్టిపెట్టినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. 'వ్యవసాయ అభివృద్ధి, దిగుబడి పెంపు, గ్రామాల్లో నిర్మాణాత్మక అభివృద్ధి, సమగ్రాభివృద్ధి పథంలోకి అందరినీ కలుపుకుని వెళ్లడం, మేకిన్ ఇండియాలో భాగంగా ఉత్పత్తి పెంపు, ఎమ్ఎస్ఎమ్ఇలకు మద్దతు, ఉద్యోగాలు కల్పించే అభివృద్ధి, ప్రజా ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణల రంగంలో పెట్టుబడులు, ఇంధన సరఫరా పరిరక్షణ, ఎగుమతులకు ప్రోత్సాహం, ఆవిష్కరణలు పెంచి పోషించడం ఇందులో భాగం. ఈ అభివృద్ధి యాత్రలో వ్యవసాయం, ఎమ్ఎస్ఎమ్ఈ, పెట్టుబడులు, ఎగుమతులు మన శక్తివంతమైన ఇంజన్లు' అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.




**బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం**

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు
పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు
పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు
మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు
రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు
ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు
అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు
మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు
మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు
రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు
వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు
మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ. 4,27,192 కోట్లు
మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు
వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు
రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు
నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు
ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు
ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు

**బడ్జెట్ కేటాయింపులు ఇలా..**

రక్షణ రంగం %-% రూ. 4,91,732 కోట్లు
గ్రామీణాభివృద్ధి %-% రూ. 2,66,817 కోట్లు
హెూం శాఖ %-% రూ. 2,33,211 కోట్లు
వ్యవసాయ, అనుబంధ రంగాలు %-% రూ. 1,71,437 కోట్లు
విద్యారంగం %-% రూ. 1,28,650 కోట్లు
ఆరోగ్య రంగం %-% రూ. 98,311 కోట్లు
పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు
ఐటీ, టెలికాం %-% రూ. 95,298 కోట్లు
ఇంధన రంగం %-% రూ. 81,174 కోట్లు
వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు %-% రూ. 65,553 కోట్లు
సామాజిక, సంక్షేమ రంగం %-% రూ. 60,052 కోట్లు
శాస్త్ర, సాంకేతిక రంగం %-% రూ. 55,679 కోట్లు

# అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్

**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2025పై పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రశంసలు కురిపించారు. ఇది విజనరీ బడ్జెట్ అని, అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్ అని అభివర్ణించారు. వరుసగా ఎనిమిదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు కేంద్ర హెూ మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హైవేస్ మంత్రి నితిన్ గడ్కరి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు అభినందనలు తెలిపారు.



**మోదీ ప్రభుత్వ విజన్‌కు బ్లూప్రింట్: అమిత్‌షా**

కేంద్ర బడ్జెట్‌పై అమిత్‌షా సోషల్ మీడియాలో ప్రధానమంత్రి మోదీ, ఆర్థిక మంత్రిని అభినందించారు. "ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందుతున్న, బెస్ట్ ఇండియా నిర్మాణం దిశగా మోదీ ప్రభుత్వ విజన్‌కు బడ్జెట్ 2025 ఒక బ్లూప్రింట్. రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, బాలల విద్య, న్యూట్రీషియన్ అండ్ హెల్త్ నుంచి స్టార్టప్, ఇన్నొవేషన్ వరకూ ప్రతి రంగంపైన బడ్జెట్‌లో దృష్టి సారించారు" అని అమిత్‌షా అన్నారు. మధ్యతరగతి వర్గం ఎప్పుడూ మోదీ హృదయంలో ఉంటారని, 12 లక్షల ఆదాయం వరకూ జీరో టాక్స్ వల్ల మధ్యతరగతి వర్గానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, లబ్దిదారులందరికీ ఈ సందర్భంగా అభినందలు తెలుపుతున్నానని అన్నారు.

**స్వయంసమృద్ధి భారత్‌కు చేయూత: శివరాజ్**

బీజేపీ 3.0 బడ్జెట్‌పై శివరాజ్ సింగ్ చౌహాన్ సంతోషం వ్యక్తం చేశారు. "స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది. అభివృద్ధి భారత్ నిర్మాణాన్ని సాధించడానికి అవసరమైన పట్టుదల, గట్టి నమ్మకం బడ్జెట్‌లో కనిపించింది. బడ్జెట్‌లో వ్యవసాయం, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. మధ్యతరగతి వర్గానికి భారీ గిఫ్ట్ ఇచ్చారు. ఆదాయం పన్ను పరిమితి రూ.12 లక్షలకు పెంచుతారని ఏ ఒక్కరూ ఊహించలేదు" అని అన్నారు. అన్నిరంగాల అభివృద్ధిపై బడ్జెట్ దృష్టి సారించిందన్నారు. ప్రజాసంక్షేమం, మానవతా దృక్పథంతో బడ్జెట్ రూపొందించినందుకు ప్రధాన మంత్రి మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్: గడ్కరి

ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ సహా సంస్కరణలు, యువనాయకత్వం, కమ్యూనిటీ పార్టిసిపేషన్, మహిళా సాధికారత, కేంద్ర రాష్ట్ర సమన్వయంతో అభివృద్ధికి బడ్జెట్ పట్టం కట్టిందని నితిన్ గడ్కరి అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, డిజిటల్ విస్తరమ, మౌలిక సదుపాయలతో సంపద వృద్ధి పెరుగుతుందన్నారు.

**అభివృద్ధి భారత్ దిశగా: రాజ్‌నాథ్ సింగ్**

అభివృద్ధి భారత్ దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలల సాకరం దిశగా రూపొందించిన అద్భుతమైన బడ్జెట్ ఇదని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. యువత, పేదలు, రైతులు, మహిళలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి బడ్జెట్ దోహదపడుతుందన్నారు. కాగా, బీజేపీ కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని పేదలు, యువకులు, రైతులకు లబ్ధి చేకూర్చడమే కాకుండా, మహిళా సాధికారణ, యువతకు ఉద్యోగావకాశాలు కల్పనకు దోపదపడుతుందని హర్యానా సీఎం నయబ్ సింగ్ సైనీ అన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ.5 లక్షలకు పెంచడం వల్ల తమ (హర్యానా) రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

కాగా, ఇది గొప్ప బడ్జెట్ అని, ముఖ్యంగా మధ్యతరగతి వారికి ఎంతో ప్రయోజనం చేకూరే బడ్జెట్అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రశంసించారు. రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మైలురాయని అన్నారు. వ్యవసహాయం రంగంలోనూ పలు స్కీమ్‌లు ప్రవేశపెట్టారని, ఇది పాథ్‌బ్రేకింగ్ బడ్జెట్ అని కొనియాడారు.

# తాజా బడ్జెట్‌లో మాల్దీవులకు పెరిగిన కేటాయింపులు

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో భారత్ మాల్దీవులకు అందించే ఆర్థిక సాయాన్ని భారీగా పెంచింది. గతంలో పోలిస్తే ఈసారి మాల్దీవులకు అభివృద్ధి కోసం అందించే ఆర్థిక సాయాన్ని మోదీ ప్రభుత్వం ఏకంగా 28 శాతం మేర పెంచింది. గతేడాది ఇరు దేశాల మధ్య తీవ్ర దౌత్య ఉద్రిక్తతలు పొడచూపిన నేపథ్యంలో తాజా కేటాయింపులు ఆసక్తికరంగా మారాయి. ఉద్రికత్తల నడమ భారత్ అప్పట్లో మాల్దీవులకు అందించే నిధుల్లో కోత విధించింది. తదనంతరం, పరిస్థితులు సర్దుమణిగాయనేందుకు సూచనగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మోదీ ప్రమాణస్వీకారానికి కూడా హాజరయ్యారు. దీనికి బలం చేకూర్చేలా భారత్ మార్లదీవులకు ఇచ్చే ఆర్థికసాయాన్ని మునుపెన్నడూ చూడని స్థాయిలో పెంచింది



బడ్జెట్ వివరాల ప్రకారం, ఈమారు మాల్దీవుల అభివృద్ధి కోసం ప్రభుత్వం 600 కోట్లు కేటాయించింది. ఇక గతేడాది మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వం కేవలం 470 కోట్లే కేటాయించింది. ఇక ఎన్నికల నాటి మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.600 కోట్లు కేటాయించడం గమనార్హం. ప్రధాని మోదీ లక్షద్వీప సందర్శన తరువాత మాల్దీవులు అవాకులు చవాకులు పేలిన విషయం తెలిసిందే. తమ పర్యాటకులను భారత్ తన వైపు ఆకర్షించే క్రమంలో తీసుకున్న చర్య మోదీ పర్యటన అని భావించిన మాల్దీవుల నాయకులు అనవసర వ్యాఖ్యలు చేసి దౌత్య వివాదాన్ని రేకెత్తించారు. ఆ తరువాత ఇండియా వ్యతిరేక ప్రచారంతో గద్దెనెక్కిన ముయిజ్జు క్రమంగా భారత్‌తో సఖ్యత పెంచుకున్నారు.


ఇక పొరుగు దేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన మోదీ ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో భూటాన్‌కు అత్యధికంగా రూ.2150 కోట్ల నిధులను కేటాయించింది. నేపాల్‌కు రూ.700 కోట్లు కేటాయించింది. ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్న మాల్దీవులకు రూ.600 కోట్లు, మారిషస్‌కు రూ.500 కోట్లు ప్రకటించారు.

## ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం : మాయావతి



ఇవాళ పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఎస్పీ అధ్యక్షురాలు మాయవతి విమర్శలు గుప్పించారు. ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. ఈ మేరకు మాయవతి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. దేశం అధిక జనాభా, ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం రోడ్లు, తాగునీరు , విద్య , వైద్యం లాంటి కనీస సదుపాయాల కొరత తదితర సమస్యలను ఎదుర్కొంటున్నదని, కేంద్ర బడ్జెట్‌లో ఇవేవీ ప్రస్తావనకు రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఏండ్ల కొద్ది కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన విధానాన్నే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తూ వస్తున్నాయని మాయావతి మండిపడ్డారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తే సామాన్య ప్రజలకు మేలు జరగదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాలు చూసుకుంటే ప్రజా సమస్యలకు పరిష్కారం లభించదని వ్యాఖ్యానించారు. బీజేపీ 'డెవలప్డ్ ఇండియా' విజన్‌లో బహుజనులను కూడా కలుపుకుపోవాలని ఆమె చురకవేశారు.

## మళ్లీ భారీగా ఎన్‌కౌంటర్



**రాయ్‌పూర్, ఫిబ్రవరి 01:** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకొంది. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు హతమయ్యారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భద్రతా దళాలు వెల్లడించాయి. మరోవైపు మావోయిస్టుల కోసం భద్రతా దళాలు చేపట్టిన కూబింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. గంగలూరు పోలీస్ స్టేషన్ పరధిలో మావోయిస్టులు సమావేశమయ్యారంటూ భద్రతా దళాలకు శనివారం ఉదయం సమాచారం అందింది. దీంతో ఆ ప్రాంతానికి చేరుకొన్న భద్రత దళాలు కూంబింగ్ చేపట్టాయి. ఆ క్రమంలో వారికి మావోయిస్టులు ఎదురు పడ్డారు. దీంతో వారు.. భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డారు. ఆ వెంటనే భద్రతా దళాలు స్పందించి.. ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో ఇరువైపులా హెూరా హెూరీ కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరిగవచ్చని భద్రతా దళాలు స్పష్టం చేస్తున్నాయి.

ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటికే పలు ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. ఆ యా ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మరణించిన విషయం విధితమే. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామంటూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టమైన ప్రకటన చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే దాదాపుగా మావోయిస్టులు తుడుచు పెట్టుకు పోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మాత్రం వారి జాడ ఇంకా ఉంది. దీంతో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు కేంద్రం వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. అందులోభాగంగా మావోయిస్టులు లొంగి పోయి జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే.

ఇక కేంద్రం హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో రెండు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా మావోయిస్టుల బాధిత కుటుంబాలతో సమావేశమయ్యారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీస్ స్టేషన్‌లో సీఎం దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సీనియర్ మావోయిస్టు చలపతి మరణించారు. ఆయనపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తున్నాయి. అందులోభాగంగా తరచూ ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి.

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది



పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్ 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా రాహుల్‌గాంధీ నేరుగా 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది' అని వ్యాఖ్యానించారు. అయితే మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ మాత్రం బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ బడ్జెట్‌ను దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఒక వీడియో ప్రసంగాన్ని విడుదల చేశారు.

## అదుపుతప్పి కాలువలో పడ్డ వాహనం.. ఏడుగురు దుర్మరణం

వివాహ వేడుకకు వెళ్లిన 14 మందితో తిరిగివస్తున్న వాహనం అదుపుతప్పి కాలువలో పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఇద్దరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. మరో ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. హర్యానా రాష్ట్రం లోని ఫతేహాబాద్ జిల్లా లో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి హర్యానాకు చెందిన 14 మంది పంజాబ్‌లో ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి స్వస్థలానికి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి కాలువలో పడింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ముగ్గురిని రక్షించి ఆస్పత్రికి తరలించారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మరణించారు. మిగతా ఇద్దరికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు వెల్లడించారు. శనివారం ఉదయం మరో ఆరు మృతదేహాలను వెలికితీశారు. ఇంకో ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. మృతుల్లో ఓ ఏడాదిన్నర పసిబిడ్డ, పదేళ్ల బాలిక ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు

-మొదటిపేజీ తరువాయి



ఐటీ అంటే తెలీదు. బిల్ గేట్స్ ఇంటర్నెట్ తీసుకొచ్చాక ప్రపంచమంతా కుగ్రామంగా మారింది. ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఆనాడు ఫైల్స్ మోసుకెళ్లి అమెరికాలో ప్రముఖ కంపెనీల చుట్టూ తిరిగాను. హైటెక్ సిటీ కట్టేందుకు చాలా శ్రమించాను. ఎన్నో సమావేశాలు నిర్వహించాను. హైటెక్ సిటీ చూశాక యువతకు బాగా చదువుకోవాలని ఆశ పుట్టింది. 9 ఏళ్లలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చాను. ఆ కాలేజీలను చూసి యువత చదువుకున్నారు. ప్రపంచమంతా మన తెలుగువాళ్లు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. నేడు అమెరికన్స్ తలసరి ఆదాయం 60 వేల డాలర్లు ఉంటే, అక్కడి మన తెలుగు వారి తలసరి ఆదాయం లక్షా 20 వేల డాలర్లుగా ఉంది. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 80 దేశాల్లో తెలుగువారు 53 రోజులు ప్రదర్శన చేశారు. 100 దేశాల్లో మన తెలుగు వారు ఉండటం గర్వ కారణం. ఏపీని వర్క్ ఫ్రమ్ హోమ్ హబ్ గా మారుస్తాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాను. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హోమ్ తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుంది.

భవిష్యత్ లో గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పించేందుకు స్పేస్ క్రియేట్ చేస్తాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీలు పెడుతున్నాం. ఐదు ప్రాంతాల్లో టాటా ఇన్నవేషన్ హబ్స్ రాబోతున్నాయి. మీ ఊర్లోనే కూర్చుని పనిచేయవచ్చు. వీటితో పాటు వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటూ అదనంగా సంపాదించవచ్చు.

**లోకేశ్ ఆలోచనల నుంచే వాట్సాప్ గవర్నెన్స్**

యువగళం పాదయాత్ర సమయంలో లోకేశ్ ఆలోచనలు నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాము. ఏడు నెలల్లో చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను. నా తల్లి కష్టం ఏ ఆడబిడ్డకూ రాకూడదని దీపం పథకం పెట్టి దేశంలోనే మొదటిసారి గ్యాస్ అందించాము. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. త్వరలో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తాం. కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతు భరోసా కింద రూ. 20 వేలు అందిస్తాం. రూ. 6 కోట్లతో ఈ జిల్లాలో గుంతలు లేని రోడ్లు వేశామంటే మీరు ఎంచుకున్న ప్రభుత్వం ఏం చేసిందో ఈ ఒక్క ఉదాహరణ చాలు.

**సీమ సస్యశ్యామలానికి ఎన్టీఆర్ కారణం**

ఓ వైపు ఐటీ మరోవైపు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. రాయలసీమ నేడు ఇలా అయినా ఉందంటే అందుకు ఎన్టీఆర్ కారణం. రాయలసీమలో ప్రాజెక్టులు ప్రారంభించింది ఎన్టీఆర్ అయితే నేను వాటిని ముందుకు తీసుకెళ్లాను. 2014-2019 మధ్య నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ. 64 వేల కోట్ల వ్యయం చేశాము. గత ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. విధ్వంస పాలనపై ప్రశ్నిస్తే నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. మళ్లీ డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన పరిస్థితి తెచ్చారు. మీకు కులాలు, ప్రాంతాలు, మతాలు వద్దు. ఎవరు మనకు న్యాయం చేశారు, ఎవరు ముందు చూపుతో ఆలోచించారు, ఎవరి వల్ల బాగుపడ్డామో మీరు ఆలోచించగలిగారంటే ఎప్పటికీ ఈ ప్రభుత్వానికే ఓటేస్తారు... అని సీఎం చంద్రబాబు అన్నారు.

**హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది**

ఏపీ ముఖ్యమంత్రి ఇవాళ అన్నమయ్య జిల్లా మోటకట్లలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సామాజిక పెన్షన్లను స్వయంగా అందించారు. ఓ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆటోడ్రైవర్లతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోటకట్ల గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారని వైసీపీ నాయకత్వంపై మండిపడ్డారు. అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లామని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు ఐదేళ్లు నష్టపోయారని, ప్రజల్లోనూ ఆలోచనా విధానం మారాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక, హైదరాబాదులో అడుగడుగునా తన కృషి ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. అప్పుడు హైదరాబాదును అభివృద్ధి చేశాం... ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నడుం బిగించామని అన్నారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాటతో భ్రష్టుపట్టించారని విమర్శించారు. యువతకు సరైన భవిష్యత్ ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసే సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు మండలాల పరిధిలో టెక్ టవర్లు నిర్మిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తుండడం శుభసూచకం అని, ఆరు నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ తో ముందుకెళుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యమని తెలిపారు.

# అమరాతి ఔటర్‌లో మార్పులు

**విజయవాడ :** చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక.. అమరావతి పనులపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. గతంలో నిలిచిపోయిన పనులను మళ్లీ స్టార్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్రం సహకారంతో పలు ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. వీటి సంగతి అటుంచితే.. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. వీలైనంత త్వరగా దీని నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రయత్నాలు చేస్తోంది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి తాజాగా మార్గం సుగమమైంది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖకు చెందిన అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఓఆర్ఆర్‌కు ఆమోదం తెలిపింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో అప్రూవల్ కమిటీ నాలుగు చోట్ల స్వల్ప మార్పులను సూచించింది. దాని ప్రకారం మార్పులు చేసి.. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రతిపాదనలు పంపింది. వాటికి కూడా ఆమోదం లభించింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి దాదాపు వారం రోజుల్లో అధికారిక పత్రాలు అందుతాయని.. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు చెబుతున్నారు..తాజాగా ఆమోదించిన అలైన్‌మెంట్ ప్రకారం.. ఔటర్ రింగ్‌రోడ్డు 189.4 కిలోమీటర్ల మేర ఏర్పాటు కానుందని అధికారులు చెబుతున్నారు.ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 22 మండలాల పరిధిలోని 87 గ్రామాల మీదుగా 6 వరుసల్లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరగనుంది.ఇటీవల ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు డ్రోన్ సర్వే చేశారు. ఈ సర్వేలో రెండు చోట్ల చేపల చెరువులు, ఒకచోట గోడౌన్, మరోచోట ?తర నిర్మాణం ఉన్నట్లు గుర్తించారు.కృష్ణా జిల్లాలో దుగ్గిరాలపాడు- జుజ్జూరు మధ్య, మైలవరం వద్ద, సగ్గూరు వద్ద, గుంటూరు జిల్లాలోని వేజెండ్ల-శలపాడు మధ్య మార్పులు చేయాలని అప్రూవల్ కమిటీ సూచించింది..ఔటర్ రింగ్ రోడ్డు తూర్పు భాగంలో.. కృష్ణా జల్లా వల్లూరుపాలెం-గుంటూరు జిల్లా మున్నంగి మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఒక వంతెన, పల్నాడు జిల్లా బలుసుపాడు కృష్ణా జిల్లా మున్నలూరు మధ్య 3.150 కిలోమీటర్ల మేర మరో వంతెన నిర్మించనున్నారు. ఈ రెండు వంతెనలు కృష్ణా నదిపై ఉండనున్నాయి.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ వ్యయం రూ.16,310 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించనుంది. ఈ రోడ్డు నిర్మాణానికి వినియోగించే స్టీల్, సిమెంటుకు రాష్ట్ర జీఎస్టీని మినహాయించనున్నారు. ఇసుక, కంకర, గ్రావెల్‌పై సీనరేజి ఫీజును మినహాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మొత్తం 11 విభాగాలుగా, 3 దశల్లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, తెనాలి ఓఆర్ఆర్ పరిధిలోకి రానున్నాయి. దీని నిర్మాణంతో.. భూముల ధరలు పెరుగనున్నాయి. అటు కనెక్టివిటీ మరింత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.



# ఫిబ్రవరి 5న ఫీజు పోరు

**గుంటూరు :** కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని.. వైసీపీ ఆరోపించింది. తాము విద్యార్థులకు అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 5న 'ఫీజు పోరు' పేరుతో ఉద్యమానికి రెడీ అవుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆ పార్టీ నేతలు విడుదల చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు. జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఫీజు పోరు కార్యక్రమంలో భాగంగా.. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి వైసీపీ నేతలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు ఇవ్వనున్నారు. కూటమి ప్రభుత్వం విద్యా దీవెన కింద రూ.2,800 కోట్లు, వసతి దీవెన కింద రూ.1100 కోట్ల స్కాలర్‌షిప్.. రెండూ కలిపి దాదాపు రూ.3900 కోట్లు బకాయి పడిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా.. కొన్ని చోట్ల కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను క్లాస్‌లకు రానివ్వడం లేదని.. మరికొన్ని చోట్ల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. పేద విద్యార్థులు చదువులు మానుకుని కూలీ చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పించారని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతి పేద విద్యార్థి ప్రపంచ స్థాయిలో అవకాశాలకు పోటీ పడాలని ఆనాడు సీఎంగా జగన్ భావిస్తే.. నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని వైసీపీ లీడర్లు ఫైర్ అవుతున్నారు.వైఎస్సార్ పక్కాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేశారు. నిరుపేద కుటుంబాలకు వారి పిల్లల ఫీజులు భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఆ తర్వాత జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మరింత పటిష్టంగా అమలు చేశారు. 2019లో చంద్రబాబు రూ.2800 కోట్లు బకాయిలు పెట్టి దిగిపోయారు. సీఎంగా జగన్ ఆ బకాయిలు చెల్లించారు. జగన్ కంటే ఇంకా ఎక్కువగా మేలు చేస్తామంటూ గత ఎన్నికల్లో ప్రజలను నమ్మించిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయి. తీరా గద్దెనెక్కిన తరువాత విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు' అని వైసీపీ విమర్శించింది.ప్రతిపక్షంగా వైసీపీ ఈ అన్యాయాన్ని చూస్తూ ఊరుకోదు. కచ్చితంగా ప్రభుత్వ మెడలు వంచి విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరు కొనసాగిస్తాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇప్పటికైనా విద్యార్థులను ఆదుకునేందుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఫిబ్రవరి 5వ తేదీ లోగా మొత్తం బకాయిలను చెల్లించకపోతే తీవ్ర పరిణామాలను ఈ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న దిగజారుడు రాజకీయాలను చూసి ప్రజలు ఈసడించుకుంటున్నారు' అని వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.




## వికసిత్ భారత్ వైపు నడిపించేలా బడ్జెట్..

-మొదటిపేజీ తరువాయి



మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని చెప్పుకొచ్చారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుందని చెప్పారు. 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని వివరించారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోందన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతిని ఆర్థికంగా బలోపేతం చేస్తాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్‌లోనూ కొనసాగిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి అయిన ఆ ప్రాజెక్ట్ వేగంగా పూర్తి చేసే అవకాశం లభించిందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వివరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందన్నారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులు ఇవ్వడం ద్వారా పోర్టు సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. వాణిజ్య విస్తృతికి ఆస్కారం కలుగుతుందని.. 2019-24 మధ్య రాష్ట్రం పాలన, ఆర్థికపరమైన విధ్వంసాన్ని ఎదుర్కొందన్నారు. ఆ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్న ఈ తరుణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌లకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## వారిపై పోస్టులు పెట్టారో జాగ్రత్త..

-మొదటిపేజీ తరువాయి

శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో బాలికను ఒక వ్యక్తి కొడితే గ్యాంగ్ రేప్ అని వైసీపీ నేతలు అబద్ధపు ప్రచారం చేశారన్నారు. నిన్న శ్రీకాకుళం జిల్లాలో బాలిక ఇష్యూకు సంబంధించి నిందితుడిని 24 గంటల్లో పట్టుకున్నామన్నారు. మాజీ మంత్రి ధర్మాన , మరికొందరు వైసీపీ నేతలు బాలిక ఇంటికి వెళ్లి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బాధిత కుటుంబం అత్యాచారం జరగలేదని ఫిర్యాదు ఇచ్చినా కావాలనే వైసీపీ నేతలు నీచ రాజకీయం చేస్తున్నారన్నారు. ఎవరైనా సరే నిందితులను 24 గంటల్లో పట్టుకుంటున్నామన్నారు. మహిళలతో గంట, అరగంట అన్నవారు వైసీపీలో మంత్రులు అయ్యారని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతలు సోషల్ మీడియాలో మహిళలపై తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం మీద బురదజల్లే క్రమంలో వైసీపీ నేతలు ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. నిజం తెలుసుకోకుండా ట్విట్టర్, సోషల్ మీడియాలో మహిళలపై పోస్టులు పెడితే వెంటనే అరెస్టులు ఉంటాయని హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరికలు చేశారు. కాగా.. శ్రీకాకుళంలో బీఎస్సీ విద్యార్థినిపై దాడి తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. విజయనగరం జిల్లాకు చెందిన యువతి శ్రీకాకుళం ప్రభుత్వ బీసీ వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినిపై కొందరు వ్యక్తులు దాడి చేశారు. ఇంటర్న్‌షిప్ చేస్తున్న యువతి కళాశాలకు వెళ్లకుండా హాస్టల్‌లోనే ఉంటోంది. ఈ క్రమంలో నిన్న పుస్తకాల కోసం బయటకు వెళ్లిన విద్యార్థిని రాత్రి సమయంలో హాస్టల్ సమీపంలోని అపస్మారకస్థితిలో పడి ఉండటాన్ని తోటి విద్యార్థినిలు గుర్తించి హాస్టల్ వార్డెన్‌కు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని శరీరంపై గాయాలు ఉండటంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే విద్యార్థినిపై అత్యాచారం జరిగినట్లు ఆధారాలు ఏమీ లేవని ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే విద్యార్థినిపై దాడికి సంబంధించి మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు ఆరా తీశారు. బాధ్యుతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీని ఆదేశించారు.

## జగన్ ప్రజల్లోకి వస్తారు...

-మొదటిపేజీ తరువాయి

రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోసాలతో చంద్రబాబు కాలం వెల్లబుచ్చుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కూటమిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడు నెలల కూటమి పాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు, మోసాలు, అక్రమ కేసులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పెద్దిరెడ్డి సూచించారు. కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలను కొనసాగించిన ఘనత జగన్ దని చెప్పారు. కోవిడ్ సమయంలో రెండేళ్ల పాటు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ... ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేశారని కొనియాడారు. కరోనా సమయంలో చంద్రబాబు, లోకేశ్ హైదరాబాద్ లోని ఇంటికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఏ ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పెద్దిరెడ్డి చెప్పారు. ప్రజల తరపున పోరాటం చేయాలని... జగన్ ను మళ్లీ సీఎంను చేసుకోవాలని అన్నారు. త్వరలోనే వైఎస్ జగన్ ప్రజల్లోకి రానున్నారని వివరించారు. ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక ఇబ్బందులున్నా కూడా చెప్పిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించామని వివరించారు.

## ఇక అంతా ఆయనేనా

**ఒంగోలు :** వైసీపీలో నెంబరు టూ అనుకునే వారంతా వరసగా వెళ్లిపోతున్నారు. జగన్ పార్టీని వీడి సీనియర్ నేతలు వెళ్లిపోతుండటంతో ఇక నెంబరు 2 స్థానం ఎవరిదన్న దానపై ఆసక్తికరమైన చర్చ మొదలయింది. మొన్నటి వరకూ విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబరు టూ గా వ్యవహరించారు. ఆయనను కొద్దికాలం క్రితం జగన్ ఉత్తరాంధ్రకు ఇన్ ఛార్జిగా కూడా నియమించారు. అయితే ఆయన రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇప్పుడు జగన్ ఎవరి మీద ఎక్కువ ఆధారపడతారన్న దానిపై చర్చ జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఆయన ప్రభుత్వ సలహాదారుగానే పనిచేశారు.. జగన్ చెప్పిన పనిని చేయడమే సజ్జల రామకృష్ణారెడ్డి చేసేవారు. జగన్ ఆదేశాలను అమలు చేసేంత వరకే సజ్జల పని. అంతకు మించి జగన్ వద్ద ఫ్రీగా మాట్లాడేందుకు కూడా ఆయనకు అవకాశం లేదన్నది అందరికీ తెలిసిందే. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి కొంత ఇబ్బంది పడుతున్నారు. ఆయనపై వరసగా కేసులు కూడా నమోదయ్యాయి. సకల శాఖ మంత్రిగా ఆయన నాడు పేరు పొందడంతో ప్రస్తుత అధికార పార్టీకి లక్ష్యంగా మారడంతో ఆయన కొంత దూరంగా ఉంటూ వస్తున్నారు. రేపు ఎన్నికల సమయం వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అయ్యే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం వైసీపీని వదిలి జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు. జగన్ కు దగ్గర బంధువు కావడంతో ఆయనకు కొంత ఫ్రీ హ్యాండ్ ఉండేది. ప్రకాశం జిల్లాలో ఆయన చెప్పిన వారికే 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో అనేక నియోజకవర్గాల్లో జగన్ టిక్కెట్ ఇచ్చారంటారు. ఆయన సిఫార్సుకు అంత వాల్యూ జగన్ ఇచ్చేవారు. అదే సమయంలో జగన్ కు బాబాయి అయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకాశం జిల్లాలో చేయి పెట్టడానికి వీలయ్యేది కాదు. ఎందుంకటే బాలినేని, వైవీ సుబ్బారెడ్డికి మధ్య పొసగేది కాదు. అందుకే జగన్ వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చి ఆధ్మాత్మిక కార్యక్రమాలకే పరిమతం చేశారంటారు. ఇక ఇప్పుడు విజయసాయిరెడ్డి పార్టీలో లేరు. బాలినిని జనసేనలో ఉన్నారు.

## సంపాదకీయం

# కార్పొరేట్ల అక్రమ చౌరబాటు

వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన పత్రం (ఎన్.పి.ఎఫ్.ఎ.ఎమ్) పేరిట కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఆరెస్సెస్, బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వ కుత్సిత ఉద్దేశాలను బహిర్గతం చేస్తున్నది. రైతుల ప్రయోజనాలను బలిపెట్టి కార్పొరేట్ లాభాలను అత్యధిక స్థాయికి చేర్చడం కోసం పన్నిన పన్నాగమిది.రైతాంగ ఉద్యమం ముందుకు తెచ్చిన ఏ ఒక్క కోర్కెనూ కేంద్రం తీవ్రంగా తీసుకోలేదని ఈ ముసాయిదా స్పష్టం చేస్తుంది. గరిష్ట మద్దతు ధర (ఎం.ఎస్.పి)ను చట్టబద్ధం చేయడం, వ్యవసాయంపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం, రైతాంగానికి అనుకూలమైన పరపతి సదుపాయాలు కలిగించడం వంటి కోర్కెలను అసలు పట్టించుకోలేదని తెలుస్తుంది. రాజ్యాంగం 246వ అధికరణం ప్రకారం వ్యవసాయ మార్కెటింగ్ రాష్ట్ర ప్రభుత్వ జాబితా లోనిదని కంటితుడుపుగా ఒప్పుకుంటూనే ఆ ముసాయిదా ప్రధాన శైలి మాత్రం సమాఖ్య విధానంపై రాష్ట్రాల అధికారాలపై దాడి చేసేదిగా వుంది. రాష్ట్రాల ప్రాయోజితమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను నిర్మూలించడం, ఎ.పి.ఎం.సి ల పాత్రను రద్దు చేయడం, చిన్న మధ్యతరహా రైతాంగాన్ని ప్రైవేటు వ్యాపార కూటములకు విపరీతంగా లోబడిపోక తప్పని పరిస్థితి కల్పించడానికి దారితీసేదిగా వుంది. ప్రైవేటు హోల్‌సేల్ మార్కెట్ల ఏర్పాటు, ముఖద్వారంలోనే కార్పొరేట్ వ్యాపారులు, ఎగుమతిదారులు కొనుక్కునే అవకాశం కల్పించడం వంటి అంశాలు ఈ ముసాయిదా ప్రధానంగా సూచిస్తున్నది. సంప్రదాయక వ్యవసాయ మార్కెట్ యార్డుల స్థానంలో కార్పొరేట్ అధీనంలోని గోదాములు, సిలోలు తీసుకురావడం, రాష్ట్ర వ్యాపిత మార్కెట్ ఫీజును వాణిజ్య ఫీజును ప్రవేశ పెట్టడం వంటివి ఈ ముసాయిదాలో ప్రధానంగా సూచించిన సంస్కరణల్లో వున్నాయి. బడా కార్పొరేట్లు ఎ.పి.ఎం.సి మార్కెట్ యార్డులను తోసిపుచ్చి తామే నేరుగా రైతుల ఉంచి కొనుగోలు చేయాలని ఆ ముసాయిదా ప్రతిపాదిస్తున్నది. రిలయన్స్, అదానీలతో సహా బడా కార్పొరేట్ కంపెనీలకు విస్తారమైన గోదాము వ్యవస్థ వుంది. హర్యానాలోని సిర్సా, పంజాబ్‌లోని లుధియానాలలో ప్రైవేటు రైల్వే నెట్‌వర్క్ కూడా వుంది. ఎం.ఎస్.పి అనే దానికి కార్పొరేట్ లాబీ, అలాగే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిదారులు పచ్చి వ్యతిరేకతతో వున్నారు. ఎందుకంటే వ్యవసాయోత్పత్తులను కారుచౌకగా కొనేయడమే ఎప్పుడూ వారి వ్యూహంగా వుంటున్నది. దానికి కొంత నాణ్యత జోడించి బ్రాండు వేసి మార్కెట్‌లో అమ్ముకోవడమే వారి లక్ష్యం. ఈ క్రమంలో విపరీతమైన లాభాలు గుట్టలు పోగు పోసుకోవాలని చూస్తారు. ఈ విధంగా బడా వ్యాపార వర్గాలు రైతులనూ అలాగే వినియోగదారులను కూడా దోచుకుంటున్నాయి. మార్కెట్ సామర్థ్యం పేరుతో కేంద్రం వ్యవసాయోత్పత్తులను కార్పొరేట్ లూటీకి అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నది. కార్పొరేట్ పరిశ్రమలు, వాణిజ్యవేత్తలు ప్రాథమిక ఉత్పత్తిదారులైన రైతుల నుంచి తాము కబళించిన అదనపు లాభంలో కొంత శాతాన్నయినా వారు అందించిన ముడి సరుకుకు గిట్టుబాటు ధరగా కలపాలని ముసాయిదాలో ఎలాంటి నియంత్రణ నిబంధన పెట్టలేదు. ఈ విధంగా బిజెపి నాయకత్వంలోని ఎన్.డి.ఎ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాలకు లొంగిపోతున్నది. రైతాంగ ఆత్మహత్యలు, రుణభారం కొనసాగడానికి కారణమవుతున్నది. రైతాంగం దివాళా తీసే పరిస్థితిని సృష్టిస్తున్నది. ఎ.పి.ఎం.సి చట్టాన్ని రద్దు చేయడంతో బీహార్‌లో మండీలు పోయాక ఎలాంటి శోచనీయ పరిస్థితులు ఏర్పడ్డాయో ఈ నివేదిక డాక్యుమెంటుగా నివేదించడం చెప్పుకోదగిన అంశం. ఇదెంతో వైరుధ్యభరితం. పరాకాష్ట. ఎందుకంటే ఢిల్లీలో రైతాంగ పోరాటం తారా స్థాయిలో వుండగా.. ఆరెస్సెస్-బిజెపి వర్గాలు, కేంద్ర ప్రభుత్వానికి సన్నిహితులైన కార్పొరేట్ వర్గాలు ఎ.పి.ఎం.సి చట్టం రద్దును వ్యవసాయ మార్కెట్ల నియంత్రణ ఎత్తివేతకు గొప్ప ఉదాహరణ అన్నట్టు కథనాలు ప్రచారంలో పెడుతూ వచ్చాయి. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయాలని ఈ ముసాయిదా సుస్పష్టంగా చెబుతోంది. వ్యవసాయాన్ని సంస్కరించడానికి అదొక్కటే మార్గమని చూపిస్తున్నది. ఉదాహరణకు ఈ ముసాయిదా ఎంతో గొప్పగా చెప్పబడిన మోడీ అత్యంత ప్రియ పథకమైన ఎఫ్.పి.వో పథకం కార్పొరేట్ చొరబాటుకు మార్గంగా ఊహిస్తున్నది. దీని ప్రకారం ఎఫ్.పి.వోలు క్లస్టర్ల ప్రాతిపదికగా బడా వ్యాపార సంస్థలతో కాంట్రాక్టు ఏర్పాట్లు చేసుకుని రంగంలోకి దిగడానికి సానుకూల వాతావరణం సృష్టించాల్సి వుంటుంది. ఎఫ్.పి.వో పథకాన్ని ముందుకు తీసుకుపోవడానికి వీలుగా సి.ఐ.ఐ, ఎఫ్.ఐ.సి.సి.ఐ వంటి కార్పొరేట్ గ్రూపులు చూపిస్తున్న మహా ఆరాటం ఇప్పుడు ఆవిష్కృతమవుతున్నది. ఫ్యూచర్స్ బహిరంగ మార్కెట్ ద్వారా పెట్టుబడుల ప్రవేశాన్ని మరింత లోతుకు తీసుకుపోవాలన్న సూచనను కూడా ఇదే బడా వ్యాపార సంస్థల ఉచ్చుగా మాత్రమే చూడవలసి వుంటుంది. దీనివల్ల బహుళజాతి కంపెనీలు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు దేశీయ ఆహార పరిశ్రమలోకి ప్రవేశించి ఆధిక్యత సంపాదించి నియంత్రించేందుకు అవకాశం లభిస్తుంది. తద్వారా భారతీయుల ఆహార భద్రత ప్రమాదంలో పడుతుంది. ఈ ముసాయిదాకు ఇప్పటికే గట్టి ప్రతిఘటన మొదలైంది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుపై ఈ ముసాయిదాను దగ్ధం చేస్తూ దేశ వ్యాపితంగా వేలాది మంది రైతులను డిసెంబరు 23న ప్రదర్శనలో సమీకరించింది. అదే విధంగా జనవరి 26న ట్రాక్టర్లు/వాహనాల ర్యాలీలలోకి తీసుకొచ్చింది. హర్యానాలోని తొహనాలోనూ పంజాబ్‌లోని మోగాలోనూ జరిగిన రెండు మహా కిసాన్ పంచాయత్‌లలోనే 75 వేల మంది రైతులు సమీకృతులైనారు. ఇటీవలనే ఢిల్లీలో జరిగిన ఎస్.కె.ఎం జాతీయ సమావేశాలు ఈ పోరాటాన్ని మరింత తీవ్రం చేయాలని ప్రతినబూనాయి. భారత దేశ వ్యవసాయ రంగాన్ని దేశ విదేశీ కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి అప్పగించాలని చూస్తున్న బిజెపి, ఆరెస్సెస్ ప్రభుత్వ ప్రయత్నాలను అన్ని తరగతుల ప్రజలూ బలంగా ప్రతిఘటించడం అవసరం.

# హిందీ వ్యాప్తికి మోటూరి సేవలు



మోటూరి సత్యనారాయణ హిందీ భాష ప్రచారానికి ఎనలేని సేవలు అందించిన విద్యావేత్త. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ సభలో సభ్యులు. 1966 వరకు రాజ్యసభ (భారత ప్రభుత్వ ఎగువ సభ) లో నామినేటెడ్ సభ్యులు. భారత రాజ్యాంగంలో హిందీని అధికారిక భాషగా మార్చడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. రాజభాష కమిషన్ సభ్యులుగా, స్వాతంత్ర్య సమర యోధులుగా, రాజ్యసభ సభ్యులుగా, హిందీ వికాస సమితి స్థాపకులుగా, హిందీ ప్రచార సభ ప్రధాన కార్యదర్శిగా, బహుభాషా వేత్తగా బహుముఖ సేవలు అందించిన ప్రతిభా శాలి. భారత ప్రభుత్వ పద్మశ్రీ, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత. మోటూరి సత్యనారాయణ (ఫిబ్రవరి 2, 1902 - మార్చి 6, 1995) 1902, ఫిబ్రవరి 2 వ తేదీన కృష్ణా జిల్లా దొండపాడు గ్రామంలో పెద పిచ్చయ్య, రత్తమ్మ దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య అనంతరం తెలుగు, సంస్కృతం అభ్యసించాడు. ఆంధ్ర జాతీయ కళాశాలలో ఉన్నతులైన గురువుల వద్ద శిక్షణ పొంది హిందీ బాగా అభ్యసించారు. తర్వాత ఇంగ్లీషు, తమిళం, కన్నడం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ మొదలైన భాషలు కూడా నేర్చుకున్నారు. ఆయనకు రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక, ఐతిహాసిక, వైజ్ఞానిక, సాంకేతిక విషయాలలో లోతుగా ప్రవేశం ఉండేది. అయన హిందీ ప్రచారంతో జీవితాన్ని ప్రారంభించి క్రమంగా సంఘటకులుగా, కార్యదర్శిగా, చివరకు 1938లో హిందీ ప్రచార సభకు ప్రధాన కార్యదర్శి అయి 1961 వరకు కొనసాగారు. ఆ సంస్థ ప్రథమ ప్రధాన కార్యదర్శి పండిత హరి హర శర్మకు కుడిభుజంగా ఉండి సహకరించారు. అయన దూరదృష్టి, అవగాహన వల్లనే ఈ సభ హిందీ సాహిత్య సమ్మేళనం, ప్రయాగవారి బంధనం నుండి విముక్తి పొంది 1927లో స్వతంత్ర సంస్థగా ఆవిర్భవించింది. మోటూరి ప్రధాన కార్యదర్శిగా ఉన్నంతకాలం దక్షిణ భారత హిందీ ప్రచార సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింప దగినది. 1936లో ప్రచారసభకు 4 రాష్ట్రాలలో, 4 ప్రాంతీయ శాఖల నిర్మాణం అయన దూరదృష్టిని నిరూపిస్తుంది. మోటూరి సత్య నారాయణ... మహాత్మాగాంధీ, రాజేంద్ర ప్రసాద్ లకు అత్యంత విశ్వాస పాత్రులు. 1946లో జరిగిన సభ రజతోత్సవానికి బాపూజీ 12 రోజులు ఉండి సమావేశాలు జరిపించారు. ప్రతి దినం గాంధీ ప్రార్థనా సమావేశాలలో వేలాది మంది పాల్గొనేవారు. మద్రాసు కార్పొరేషన్ నుండి త్యాగరాయ నగరంలో సుమారు ఐదున్నర ఎకరాల భూమిని సంపాదించి అప్పటి అవసరాల కనుగుణంగా భవనాలను నిర్మించారు. ముద్రణాలయం, పుస్తక ప్రచురణ, పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆదాయం సమకూర్చారు. హిందీ ప్రచారాన్ని పెంపొందించడానికి ప్రతి రాష్ట్రంలోను, కొన్నిజిల్లాలలోను, మండలాల వారీగా సంరక్షకులను ఏర్పాటుచేసి నూతన ప్రణాళికల ద్వారా దక్షిణ భారతమంతా మారుమూలల వరకు హిందీని వ్యాపింప జేశారు. మోటూరి నేతృత్వ కృషి ప్రజలలో హిందీ పట్ల ప్రేమ, గౌరవం పెంచింది. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు శిక్ష అనుభవించారు. స్వాతంత్ర్య సమర యోధులుగా తామ్రపత్ర గ్రహీతలయ్యారు. రాజకీయ రంగంలో కూడా విలువైన సేవలు అందించారు. భారత రాజ్యాంగ చట్టంలో 17వ భాగం రాజభాష అధ్యాయ నిర్మాణంలోను, దాని డ్రాఫ్టింగ్, రాజ్యాంగ సభలో నెగ్గించడంలో అయన కృషి, సహకారం ఎంతో ఉన్నాయి. రాష్ట్రపతి ద్వారా 1954 నుండి 1966 వరకు వరుసగా రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేయబడ్డారు. 1956లో రాజభాషా కమిషన్ కు సభ్యులుగా పనిచేశారు. తెలుగు భాషా సమితి స్థాపక కార్యదర్శిగా "తెలుగు విజ్ఞాన సర్వస్వం" 16 భాగాలలో ప్రచురించారు. అదే విధంగా హిందీ వికాస సమితిని కూడా స్థాపించి హిందీలో "విశ్వవిజ్ఞాన సంహిత" పేరుతో హిందీ విజ్ఞాస సర్వస్వాలను ప్రచురింపచేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను కళాప్రపూర్ణతో గౌరవిస్తే, కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ తో సన్మానించాయి. భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ (1958), పద్మభూషణ్ (1962) పురస్కారాల్ని ఇచ్చి గౌరవించింది. అయన సేవలను పురస్కరించుకుని హైదరాబాదులో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన 1957లో పెద్ద ఎత్తున అభినందన సభ జరిపి అభినందన గ్రంథం సమర్పించారు. ఆయన 1995 సంవత్సరం మార్చి 6 వ తేదీన పరమపదించారు.

# రుతుసంబంధ వసంత పంచమి



'వసంత పంచమి'గా పిలువబడే మాఘ శుద్ధ పంచమి ప్రధానంగా రుతు సంబంధ పర్వదినం. ఈదినమే చదువుల తల్లి "సరస్వతి జయంతి" గా కొన్నిచోట్ల భావించ బడుతుంది. దీనిని "సరస్వతి పూజా దినంగా, శ్రీపంచమి, మదన పంచమి, రతి కామ దమనోత్సవ పర్వదినం"గా పంచాంగ కర్తలు పరిగణిస్తారు. వసంత పంచమి నామాన్ని బట్టే దీనిని రుతు సంబంధమైనదిగా భావించవచ్చు. మకర సంక్రాంతి తరువాత ఉత్తరాయణం ప్రారంభం అవుతుంది. ఆకాలంలోనే క్రమంగా వసంత రుతు లక్షణాలైన చెట్లు చిగుర్చడం, పూలు పూయడం కనిపిస్తుంది. మాఘ మాసమే వసంత రుతువుకు ఆరంభమనే వాదనకూడా ఉంది. వసంతోత్సవారంభానికి వసంత పంచమినే కొందరు పంచాంగ కర్తలు ఉదహరిస్తారు. రాగల వసంత రుతువుకు శిశిరంలోనే స్వాగతించే పండుగ ఇది. ఈనాటి కృత్యాలలో నూతన వస్త్రధారణం, తైల స్నానాలు ప్రధానాలని చెప్పబడింది. నూతన వస్త్ర ధారులై, బుక్కా, వసంతం చల్లుకునే పండుగ అయినందునే వసంత పంచమి అని నామాంకితమైంది. "నవాన్న భక్షణ దినం"గా, సంక్రాంతికి వచ్చే ధాన్యాన్ని ఈ రోజు అన్నం వండి కులదేవతలకు నివేదించి తినే ప్రాచీన ఆచారమూ కొన్ని ప్రాంతాలలో ఉన్నది. ప్రాచీన కాలంలో "రోమనులు" కూడా "వసంత రుతు పండుగ"ను ఇదే రోజు, ఇదే మాదిరిగా చేస్తుండే వారని పేర్కొనబడింది. బ్రహ్మవైవర్త పురాణంలో.. ప్రకృతి ఖండంలో నాలుగో అధ్యాయంలో అన్ని శక్తులలో ప్రధానమైన శక్తిగల సరస్వతిని వసంత పంచమినాడు పూజించాలని చెప్పబడింది. కనుక వసంత పంచమి "విద్యారంభ దినం". జ్ఞానప్రాప్తి కోసం సరస్వతిని ఆరాధిం చమని బ్రహ్మవైవర్త పురాణం చెప్తోంది. విద్యకు అధిదేవత యైన సరస్వతిని మాఘ మాసమందు తాటియాకులు, గంటము, గ్రంథము లాది విద్యాసాధనములను దేవి ఎదుట ఉంచి, గంధ పుష్పాదులతో గ్రంథ రచన ప్రారంభ సమయంలో పూజించే ఆచారం ఉండినట్లు సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. "యాకుందేందు తుషార హార ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా యా వీణావరదండ మండిత కరా యా శ్వేత పద్మాసనా, యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభి దేవై సదా పూజితా, సామాంపాతు సరస్వతీ, భగవతీనిశ్శేష జడ్యా పహః" శ్లోక పఠనంతో పిల్లల చదువు ప్రారంభం అవుతుంది. సరస్వతీదేవి అహింసాదేవి. ఆయుధాలు ఏమీ ధరించని దేవత. తెల్లటి పద్మం మీద సరస్వతి నిల బడి ఉన్నట్లు, ఒక కాలు నిలువుగాను, మరొక కాలు దానిమీద అడ్డంగాను ఉంచుకుని, ఒక చేత వీణ మరొక చేత పుస్తకము ధరించి ఉన్నట్లు పద్మ పురాణ లిఖితం. తెల్లటి బట్టలు ధరించి, తెల్లటి పూలు, తెల్ల పూసల కంఠహారం, దానిపై తెల్లగంధం పూత తెల్లని వీణాపాణితో కూడిన ప్రశాంత, శాంతి దేవత సరస్వతి. పూజా సందర్భంలో చదువుకు, వ్రాతకు సంగీతానికి సంబంధించిన పరికరాలను ఆమె ముందుంచడం అనవాయితీ. సర్వవిద్యలకూ ఆధారమైన వాగ్దేవి చెంత పుస్తకాలు, కలాలు ఈ రోజున ఆరాధిస్తారు. "మాఘ శుక్ల పంచమ్యాం విద్యారంభే దినేపి చ పూర్వేహ్ని సమయం కృత్యా తత్రాహ్న సంయుతః రుచిః...'వసంత పంచమి రోజున ప్రాతఃకాలంలో సరస్వతీదేవిని పూజించి విద్యారంభం చేయాలని చెప్పబడింది. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. సరస్వతి ఆరాధన వల్ల వాక్సుద్ధి కలుగుతుంది. చదువుల తల్లి కృపతో సద్బుద్ధినీ పొందుతారు. పసుపు పచ్చని బట్టలు ధరించి, సరస్వతికి రోజంతా పూజలు నిర్వహిస్తూ, కీర్తనలు పాడడం సనాతన సాంప్రదాయం. ఈనాడే రతీదేవి కామదేవత పూజ చేసినట్లు, రుతురాజు వసంతునికి కామ దేవుడు మంచి మిత్రుడైనట్లు, కనుక ఈనాడు "రతీ మన్మద, వసంతుల పూజలు" చేయాలని పురాణ కథనం. రతీ మన్మథులను పూజించి మహోత్సవ మొనరించవలెనని, దానములు చేయవలెనని, దీని వలన మాధవుడు (వసంతుడు) సంతోషించునని నిర్ణయామృతకారుడు పేర్కొన్నాడు. రుగ్వేదంలో ప్రధానంగా గ్రీష్మ, శారద వసంత కాలాలు మూడే పేర్కొనబడినాయి. వసంత పంచమి నాటికే మామిడి తదితర చెట్లు బాగా చిగురించి, పుష్పిస్తాయి. పనస మొదలైనవి పైరు గాలికి పిందెలుగా మారుతాయి. శీతాకాలపు పడిశాలు దగ్గులాంటి రుగ్మతలు క్రమంగా తగ్గుతాయి.

# జీవవైవిధ్య కేంద్రాలు.. చిత్తడి నేలలు

సముద్రం, నది, ఇతర నీటి వనరుల తీర ప్రాంతాలలో లోతు తక్కువ వుండి ఎక్కువ కాలం నీటి నిల్వ వుండే భూములను చిత్తడి నేలలు అంటారు. మంచి నీటి సరస్సులు, ఉప్పునీటి సరస్సులు, మడ అడవులున్న తీర ప్రాంతాలన్నీ చిత్తడి నేలలే. ఎగువ ప్రాంతంలోని భూములు అలల తాకిడికి దెబ్బ తినకుండా ఈ చిత్తడి నేలలు అడ్డు కట్ట వేస్తాయి. అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపలు గుడ్లు పెట్టడానికి ఈ చిత్తడి నేలలు చాల అనుకూలం. సమీప నీటి నాణ్యతను పెంచడం లోను, కాలుష్య కారకాలను గ్రహించడం లోను చిత్తడి నేలలు ప్రాధాన్యతను పోషిస్తాయి. మానవుల తప్పిదాలతో పర్యావరణానికి చాల హాని కలుగు తున్నది. అలాగే చిత్తడి నేలలకు కూడా మినహాయింపు లేకుండా పోతున్నది. ఫలితంగా హాని జరుగు తున్నది. ప్రజలు వ్యవసాయ అవసరాలకు ఈ భూములను ఆక్రమించు కొని రసాయన ఎరువులకు వాడడం వల్ల.... నివాస యోగ్యానికి ఈ నేలలను పూడ్చడం తోను, చిత్తడి నేలలు విధ్వంసానికి గురవు తున్నాయి. ప్రభుత్వం పరిశ్రమల కొరకు చిత్తడి నేలలను కేటాయిచడంలో అవి మరింత విధ్వంసానికి గురవు తున్నాయి. చిత్తడి నేలల పరిరక్షణకు 1971, ఫిబ్రవరి రెండవ తేదీన ఇరాన్ లోని రాంసార్ లో ఒక అంతర్జాతీయ సదస్సు జరిగింది. అప్పుడు తీసుకున్న ఉమ్మడి ఒప్పందం పై 164 దేశాలు సంతకం చేశాయి. దాన్నే "రాంసార్ ఒప్పందం" అంటారు. చిత్తడి నేలల పరిరక్షణకు ఈ ఒప్పందంలో కొన్ని ప్రమాణాలను నిర్దేశించారు. భారత దేశం కూడా ఈ ఒప్పందం పై సంతకం చేసింది. చిత్తడి నేలలు జీవ వైవిధ్యానికి కేంద్రాలు. ఈ ప్రదేశాలలో చాలా జల చర, ఉభయ చర జీవులు... మొక్కలు, జంతువులు ఉంటాయి. చిత్తడి నేలలు ముఖ్యంగా నదీ పరీవాహక ప్రదేశాలు, సముద్ర తీర ప్రాంతాల కు సమీపంగా ఉంటాయి. ఇవి నదుల గుండా వచ్చే కాలుష్య కారక పదార్థాలను, తమలో ఇముడ్చు కుంటాయి. సముద్ర భారీ అలల నుండి సునామీల నుండి తీర ప్రాంతాలను రక్షిస్తాయి. అదే విధంగా నదుల వరదల నుండి కాపాడుతాయి. సముద్ర ప్రాంతాలు, నదీ తీరాలు, చెరువులు, సరస్సులు, నీటి ముంపు ప్రాంతాలు, తీరాల సమీపంలోని ఉప్పునీటి కయ్యలు, మడ అడవులు, మానవ నిర్మిత చేపల చెరువులు, వరి పొలాలు, సాగునీటి ఆనకట్టలు వంటివి చిత్తడి నేలల కోవకు చెందుతాయి. మానవాళి మనుగడకు ఈ నేలలు ఎంతో కీలకం. అయితే మానవుడు తన ఆవాసాల కోసం ఇలాంటి చిత్తడి నేలలను పూడ్చి గృహాలు నిర్మించడం వల్ల చిత్తడి నేలలు కనుమరుగు అవుతున్నాయి. దీనికి ఉదాహరణ ముంబై , కోల్ కత వంటి నగరాలు. దీని వల్ల బయో డైవర్సిటీ తీవ్రంగా నష్టపోతుండటం జరుగుతున్నది. ఈ క్రమంలో 1971 ఫిబ్రవరి 2 వ తేదీన ఇరాన్ దేశం లోని "రాంసార్" పట్టణంలో చిత్తడి నేలల సంరక్షణకు ఒక సదస్సు జరగగా, అన్ని దేశాలు చిత్తడి నేలలను రక్షించడానికి అంగీకరించాయి. అప్పటి నుండి ఫిబ్రవరి 2 వ తేదీని ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవంగా జరుపు కుంటున్నారు.చిత్తడి నేలల అవసరాన్ని తెలియజెప్పి, సమాజాన్ని చైతన్య పరచడం ద్వారానే వాటిని పరిరక్షించు కోవడం సాధ్యమవుతుంది. అందుకోసం వివిధ స్థాయిల్లో అవగాహన కల్పించాలి. విద్యార్థులకు పాఠ్యాంశంగా చేయాలి. విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సాగునీరు, వ్యవసాయ, మత్స్య, అటవీ ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో చిత్తడి నేలల పరిరక్షణకు కృషి చేయాలి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో చిత్తడి నేలల్లో సుమారు 60 శాతం మత్స్య సంపద, పక్షులు, క్షీరద సంతతి, సరీసృపాలు, ఉభయ చరాలు ఇప్పటికే అంతరించినట్లు పరిశోధనలు తెలుపు తున్నాయి. ఇకనైనా మేల్కొని, ఇంకా అంతరించి పోకుండా కాపాడుకోవడానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సి ఉంది.

# ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడు కీర్తిశేషులు కేసి నారాయణ:: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో డాక్టర్ ఆర్వి నాయుడు మెమోరియల్ లా న్ పార్కును ఏర్పాటు చేశారు ఆ లాన్ ఆవరణంలో కీర్తిశేషులు కేసీ నారాయణ విగ్రహం అలాగే కీర్తిశేషులు నెట్టప్ప విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పార్కును డివి రమణమూర్తి ఏ ఎస్ పి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేయడం జరిగింది అలాగే విగ్రహాలను రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి చల్ల కోదండరాం ప్రారంభించారు అనంతరం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్టేడియంలో ఓపెనింగ్ చేశారు ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో శ్రీ శంకరన్న గిరి స్వామి ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు చేసి చాలా ఏళ్ల కాలం అవుతుంది అంతకు ముందు ఎక్కడ కూడా కాలేజ్ లేకపోతే కీర్తిశేషులు కేసీ నారాయణ అలాగే కీర్తిశేషులు నెట్టప్ప ఇద్దరు మంచి స్నేహితులు వారిద్దరూ ఒక కాలేజీలో స్థాపించాలని అనుకున్నారు బస్టాండ్ సమీపంలో ఒక రేకుల షెడ్డు లో కాలేజీ ఏర్పాటు చేశారు ఆ కాలేజీకి ఏ పేరు పెట్టాలో తెలియక ఒక ఆధ్యాధ్యమైన గురువు స్వామీజీ దగ్గరికి పోయి మా కాలేజీకి మీ పేరు పెట్టుకుంటామని అడిగారు ఆయన వద్దండి చెప్పడం జరిగింది అలాగే అతన్ని బతిమిలాడి మూడు నెలల తర్వాత శ్రీ శంకరానంద గిరి స్వామి అని నామకరణం చేశారు ఆ కాలేజీలో చదివిన విద్యార్థులు ఇప్పటికీ మంచి ఇంజనీర్లు ,డాక్టర్లు ఉన్నత స్థాయికి వెళ్లారు ఎందుకంటే కాలేజీలో విద్యార్థులకు క్రమశిక్షణ మంచి నడవడికతో ఉండడం చాలా ముఖ్యం కాలేజీలో అలా ఉంది కాబట్టి అందుకే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ శంకరానంద గిరి స్వామి కరస్పాండెంట్ కేసీ హరి, గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుంతకల్ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ , కూటమి నాయకులు కాలేజ్ చైర్మన్ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ గోపాల్, జనసేన నాయకులు, బిజెపి నాయకులు ఉపాధ్యాయులు, ప్రముఖులు పాల్గొన్నారు

## దేవాలయం చాలా విశేషంగా విశిష్టత గా ఉందని అన్నారు: రూరల్ ఎస్సై రాఘవేంద్ర




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో ఈరోజు మిల్లు రూరల్ ఎస్సై రాఘవేంద్ర వారి కుటుంబ సమేతంగా విచ్చేసి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉప ఆలయాలను దర్శించి స్వామి అమ్మవారిని దర్శించి అర్చకులు కుంకుమార్చన సేవతో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్సై మాట్లాడుతూ దేవాలయం చాలా విశేషంగా విశిష్టత ఉందని ఆలయంలో మనసుకు ఎంతో భక్తి ప్రశాంతంగా ఉందని అన్నారు ఆలయ ధర్మకర్త తలారి పరశు రాముడు మాట్లాడుతూ ఆలయ విశేషాలు గురించి తెలియజేస్తూ ఈనెల 9.2.25 తేదీ నుండి 13.2.25 స్వామి అమ్మవారి మొదటి వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయని అందరూ ఆహ్వానితులే

అలాగే స్వామి అమ్మవారి ఆశీస్సులతో మన చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో ఎక్కడ ఆలయాల్లో లేనటువంటి ఒక అద్భుతం . శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు మొదటి వార్షికోత్సవం పురస్కరించుకొని భక్తి సినిమా వీడియోస్ సంస్కృతిక ఆధ్యాత్మిక జ్ఞానులు పీఠాధిపతులు స్వామీజీల ప్రవచనాలు ఈ కార్యక్రమాలు త్రీడీ సోలో వీడియో రూపంలో లయ ప్రాంగణంలో

నిర్వహించబడును ప్రతి శనివారం మంగళవారం పండగల రోజుల్లో టైంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని భక్తులకు ప్రజలకు పిల్లలకు పెద్ద లకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించుటకు స్వామి అమ్మవారి ఆశీస్సులతో దేవస్థానంలో నిర్వహించడం జరుగుతుందని తెలపడానికి సంతోషిస్తూ అందరూ వచ్చి వీక్షించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అనే ధర్మకర్త తలారి శకుంతలమ్మ నారాయణ శివ రత్నం మురళి నాగలింగ ఆలయ కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు

# ఆమదాలవలస వైసిపి నాయకుడి హత్య కేసులో వీడిన మిస్టరీ

**10 మంది నిందితులు అరెస్టు**

**కేసు నమోదు చేసి ,రిమాండ్ కు తరలింపు**




**ఆమదాలవలస , ఫిబ్రవరి 1:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం బొబ్బిలి పేట గ్రామంలో ఇటీవల జరిగిన వైసిపి నాయకుడి హత్య కేసును పోలీసులు చేధించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస సర్కిల్ ఆఫీస్ లో సి. ఐ సత్యన్నారాయణ , ఎస్.ఐ బాలరాజు తో కలిసి నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో జిల్లా డిఎస్పీ వివేకా నంద మాట్లాడారు. బొబ్బిలి పేట గ్రామంలో వైసిపి నాయకుడు గరుగుబెల్లి చంద్రియ్య అనే వ్యక్తి పై కొంతమంది వ్యక్తులు దాడి చేయడం తో మృతి చెందారన్నారు. చంద్రియ్య భార్య ఈశ్వరమ్మ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. దర్యాప్తు లో భాగంగా హత్యకు గల కారణం చంద్రియ్య భార్య ఈశ్వరమ్మకు , చింతాడ మురళీ కృష్ణ కు మద్య ఉన్న అక్రమ సంబంధమే కారణం అని తేలిందన్నారు. మురళీ కృష్ణ కు ,మృతుడు చంద్రియ్య కు మద్య మంచి సాన్నిహిత్యం ఉండేదని ఇందులో భాగంగానే మురళీ కృష్ణ కు ఈశ్వరమ్మ కు మద్య పరిచయం పెరిగి అది కాస్త అక్రమ సంబధం కు దారి తీసిందన్నారు. కొంతకాలం కిందట ఈ విషయం బయట పడటం తో చంద్రియ్య తన భార్యను కట్టుదిట్టం చేశాడని, తనతో మాట్లాడనివ్వడం లేదన్న నెపం తో మురళీ కృష్ణ ఈ దారుణానికి ఒడికట్టాడన్నారు. పథకం ప్రకారం చంద్రియ్య భార్య ఇచ్చిన సమాచారం ప్రకారం రాత్రి తన కుమార్తెను తీసుకువచ్చేందుకు వెళ్తున్న చంద్రియ్య తలపై బీర్ బాటిల్ తో కొట్టి, కర్రలతో చితకబాది అత్యంత దారుణంగా హత్య చేశారని దర్యాప్తు లో తేలిందని తెలిపారు. దాడికి పాల్పడిన వారిలో 10 మంది ఉన్నారన్నారు. చంద్రియ్య భార్య ఈశ్వరమ్మ తో పాటు మిగతా వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరిలో ఒకరు మైనర్ కాగా మిగితా 9 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని డిఎస్పీ వివేకానంద తెలిపారు. అతి తక్కువ వ్యవధిలో దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకున్న సి. ఐ సత్యన్నారాయణ , ఎస్. ఐ బాలరాజు ను డిఎస్పీ అభినందించారు

## పలు కుటుంబాలను పరామర్శించిన వైకాపా నేతలు

**పొందూరు , ఫిబ్రవరి 1 :**



ఇటీవల మృతి చెందిన వైకాపా సానుభూతి పరుల కుటుంబాలను నియోజకవర్గ నేతలు పరామర్శించారు. శనివారం నాడు పొందూరు మండలం బాణం గ్రామంలో పెద్దింటి రవిబాబు పిన్ని కుమారుడు పెద్దింటి శ్రీను మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి కిల్లి సత్యన్నారాయణ , వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు ),పొందూరు జెడ్పీటీసీ లోలుగు కాంతా రావు , మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ పరామర్శించారు. వీటితో పాటు ఆమదాలవలస జెడ్పీటీసీ బెండి గోవింద రావు సతీమణి , వంజంగి గ్రామ సర్పంచ్ అయినటువంటి బెండి సత్యవతి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలం తమ్మయ్య పేట గురుగుబెల్లి దామోదర రావు తండ్రి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా పింఛన్ పంపిణీ




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్ పట్టణం లో 15వ వార్డు సంబంధించి పింఛన్లు పంపిణీకి నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా కార్యక్రమంలో పాల్గొని వారికి పింఛన్ అందిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డబ్బు ఎలా సహాయం అవుతున్నాయో అని అడిగి తెలుసుకున్నారు ఒకటో తేదీ ఉదయమే తలుపు తట్టి ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పింఛను అందిస్తున్నారు మా పెద్ద కొడుకు నారా చంద్రబాబు నాయుడు మమ్మల్ని నాడు 200 రూపాయలు పించను దాన్ని 4 వేల రూపాయలు పెంచి ఇచ్చారు అలాగే వికలాంగులకు 6000 ఇచ్చి ఆదుకుంటున్నాడు ఆయనకు రుణపడి ఉంటాం అంటూ వారు చెబుతుంటే ఎంతో సంతోషంగా ఉంది .కేవలం గుంతకల్ నియోజకవర్గం లోనే 36,243 పింఛన్లు ఉన్నాయి దానికి అయ్యే ఖర్చు సుమారు 16 కోట్ల 14 లక్షల 30 వేల రూపాయలు ప్రతినెలా అందుతున్నాయి 63 లక్షల పింఛన్లకు 2,719 కోట్లు అందిస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, లాయర్ కృష్ణారెడ్డి, అంజి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ హనుమంతు, బిజెపి నాయకురాలు వనగుంది విజయలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు

## మధ్యతరగతి వారికి ఎంతో మేలు జరుగు బడ్జెట్: రాష్ట్ర కో కన్వీనర్ కొలిమిసేకన్నా



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ,మధ్య తరగతి వారికి ఎంతో మేలు జరుగుతుంది ఈ బడ్జెట్ అన్ని వర్గాలకు మధ్యతరగతి వారికి ఎంతో ఊరటనిస్తుంది ప్రధానంగా రైతులకు, ధన ధాన్య యోజన కొత్త పథకం ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీ దేశంలోని 17 కోట్ల మంది రైతులకు ఎంతో మేలు చేశారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు ఎక్కువ నిధులు కేటాయించి పోలవరం ప్రాజెక్టుకు అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ కు పరిశ్రమలకు రాయితీలు రాష్ట్రంలో మరో కొత్త ఎయిర్పోర్టుల ను నెలకొల్పే దానికి ఈ బడ్జెట్ లో నిధులను కేటాయించడం హర్షించదగ్గ విషయము ఈ అభివృద్ధి డబల్ ఇంజన్ సర్కార్ ద్వారా మాత్రమే జరుగుతా ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయి మన రాష్ట్రానికి ఇన్ని నిధులు కేటాయించిన నరేంద్ర మోడీ కి అదేవిధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## అంజన్నకు మన్య సూక్త హెూమం నిర్వహించారు



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం - కసాపురం. లో ఈరోజు శనివారం పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామి వారి ఉత్సవమూర్తికి తిరుమంజన స్నపనం,(అభిషేకం) మన్యుసూక్త హెూమము నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న యువనేత పవన్ కుమార్ గౌడ్



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** పత్తికొండ పట్టణంలో వీరబ్రహ్మేంద్ర స్వామి తిరుణాల సందర్భంగా పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ.శ్యామ్ కుమార్ లికే.ఈ మాదన్న పేరుతో క్రికెట్ టోర్నమెంట్ పత్తికొండ మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది.క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా లిఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ (ఎస్ ఏ పి) అనిమిని రవినాయుడు పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్ కార్యక్రమనికీ లితెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి, యువనేత పవన్ కుమార్ గౌడ్ హాజరై, మ్యాచ్ ను విక్షించడమైనది. ఈ కార్యక్రమం లో గుంతకల్లు టీడీపీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కార్యాలయంలో' "ఫీజు పోరు" పోస్టర్ రిలీజ్



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్లు పట్టణం నందు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం లో గుంటకల్ మాజీ శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వైఎస్ఆర్సిపి ఫీజు పోరు కార్యక్రమము ఐదో తారీకు అనంతపురం జిల్లా కలెక్టర్ కి వినత పత్రాని ఇవ్వడానికి అందరూ హాజరు కావాలని కోరుతూ గుంటకల్ మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది కార్యక్రమం ఈ యొక్క కార్యక్రమానికి వచ్చినటువంటి వైఎస్ఆర్సిపి నాయకులకు , కార్యకర్తలు పాల్గొన్నారు

## 5న వైఎస్సార్సీపీ ఫీజు పోరు

పోస్టర్ ను ఆవిష్కరించిన నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్



**ఆమదాలవలస , ఫిబ్రవరి 1 :** వైఎస్సార్సీపీ పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ పిలుపుమేరకు ఈ నెల 5వ తేదీన నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు , విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు,వైకాపా అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయ కర్త చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం నాడు ఆమదాలవలస లో వైకాపా పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ఫీజు పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడం తో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యకు నిరసనగా వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు 5వ తేదీన నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం లో వెండి రథోత్సవం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం – కసాపురం.లో శనివారం సందర్భంగా వెండి రథోత్సవం భక్తుల మధ్య నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, గ్రామ ప్రజలు , భక్తులు పాల్గొన్నారు.

## ముద్రగడ ను కలిసిన రైతులు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కిర్లంపూడిలో మాజీ మంత్రి వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం ను ఒమ్మంగి రాచపల్లి గ్రామానికి చెందిన రైతులు కిర్లంపూడి లో ముద్రగడ నివాసంలో మాజీమంత్రి ముద్రగడ పద్మనాభంను రైతులు కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు

రాచపల్లి, ధర్మవరం, ఒమ్మంగి తదితర గ్రామాల్లో రైతులు పంటల పండిస్తున్నప్పటికీ ఏలేరు కాలువ నుండి నీరు తమ పంట పొలాలకు రాకండా ఇతర ప్రాంతాలకు నీరుని తరలిస్తున్నారని నీరు లేకపోవడంతో పంటల పండక అప్పుల పాలవుతున్నామని రైతులు ముద్రగడ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు

## ఖాతాదారులకు మరింత చెరువులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్లైన్ సేవలు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో వివిఎంఆర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల సేవా కేంద్రం సి యస్ పి రమాప్రభ ఆధ్వర్యంలో రైతులు, ఎస్బిఐ ఖాతాదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యల్ హెచ్ ఓ మేనేజర్ లు సురేష్, ఎలీషా రాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఖాతాదారులతో పలు అంశాలపై చర్చించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కస్టమర్లకు సేవలు మరింత సులభతరం చేసే విధంగా అడుగులు వేస్తోందని తెలిపారు 44 రకాల సేవలను ఆన్లైన్ ద్వారా ప్రతి వినియోగదారుడు ఉపయోగించుకునే విధంగా ఉందని తెలిపారు.రైతుల రుణాలతో పాటు అన్ని రకాల లోన్లు తదితర లావాదేవీ అంశాలు తెలుసుకొనుటకు 1800 1234 అనే నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఖాతాదారులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మైరాల కనకారావు,తోట వెంకటేశ్వరరావు,తోట దుర్గారావు,తోట గంగాధర్,

బీశెట్టి ప్రసాద్,బుద్ధ లోవబాబు,రాయి బాబ్జి,చిలకమర్తి సుబ్రహ్మణ్యం,పలువురు రైతులు యస్ బి ఐ ఖాతాదారులు పాల్గొన్నారు

## పిల్లల భోజనంలోనాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదు

– మండల విద్యాశాఖాధికారి జి. శ్రీరాములు





**పొందూరు , ఫిబ్రవరి 1:** పాఠశాలల పిల్లల భోజనంలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీ రాములు పాఠశాల వంట పని వారి ఏజెన్సీ పై మండిపడ్డారు. మండలంలోని మలకా%శీ% ఎంపియుపి స్కూల్ ను శనివారం హఠాత్తుగా పర్యవేక్షించారు. ప్రభుత్వం సూచించే మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని తయారు చేయాలని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రుచికరమైన వంటకాలు తయారుచేసి పిల్లలకు వేడివేడిగా పెట్టాలని ఆదేశించారు. పిల్లలకు పెట్టే ఆహారం సరిపోతుందా లేదా అనే విషయం పై పిల్లలనే అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సందర్శనలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే రీతిలో ఉపాధ్యాయ బోధనను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ది జగ్గంపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** గౌరవ అధ్యక్షుడిగా మారిశెట్టి రాధాకృష్ణ ప్రెసిడెంట్ గా దవులూరి ఈశ్వరరావు నియామకం కాకినాడ జిల్లా జగ్గంపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆ సంఘ భవనంలో ఏకగ్రీవంగా జరిగాయి. గౌరవ అధ్యక్షుడిగా మారిశెట్టి రాధాకృష్ణ, ప్రెసిడెంట్ గా దవులూరి ఈశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో వారిని పలువురు పూలమాలతో అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మారిశెట్టి రాధాకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని మా అసోసియేషన్ కు ఏ సమస్యలు లేకుండా పనిచేస్తామని,జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో మా అసోసియేషన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని అన్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం వివరాలు వైస్ ప్రెసిడెంట్ గా మందపాటి కృష్ణ వర్మ, సెక్రటరీగా సిగిరెడ్డి రాంబాబు,జాయింట్ సెక్రటరీలుగా సుంకర శ్రీనివాసరావు కొలుకులూరి వెంకటరమణ రాజు ట్రెజరర్లగా మారిశెట్టి గణేష్ రావు నడింబిల్లి సుబ్బరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీగా గండి సూర్య చక్రధర్ ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా భూపతి ఆంజనేయరాజు పులి వెంకటరాజు కొల్లి చిన్న పెండ్యాల సతీష్ నడింబిల్లి శ్రీను గొల్లపల్లి సత్యనారాయణ జ్యోతుల వెంకటరమణ యర్రవరపు గంగాధర్ మరుకుర్తి దుర్గ పిడిమి శివ పుర్రె శ్రీనివాస్ నియమించబడ్డారు

## సత్తిరాజు కుమారుడిని పరామర్శించిన ముదునూరి



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన కుండల సత్తిరాజు కుమారుడు వైరల్ ఫీవర్ తో ఆస్పత్రిలో చేరారు, వారిని ప్రతిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు పోకనాటి వెంకటేశ్వరరావు గుమ్మిడి రామకృష్ణ జువ్వల దొరబాబు పాల్గొన్నారు

## పాలకొల్లు ఎక్సైజ్ స్టేషను జిల్లా ఎక్సైజ్ అధికారి కుమారేశ్వరన్ సందర్శన





**పాలకొల్లు ఫిబ్రవరి 1 ప్రజాజ్యోతి న్యూస్ :** పాలకొల్లు ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ ను ఆ శాఖ డిస్ట్రిక్ ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ కుమారేశ్వరన్ శు క్రవారం సందర్శించి పాలకొల్లు ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో కి వచ్చే గీత కార్మికుల మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు .తరువాత స్టేషన్ రికార్డులు పరిశీలించి మరియు సిబంది పనితీరు సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషను ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ రావు తెలియజేశారు.

## డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిని మర్యాద పూర్వకంగా కలిసిన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ని జనవరి 31న శుక్రవారం మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

## ఫిబ్రవరి 5న వైయస్సార్సీపీ "“ఫీజు పోరు”గుంతకల్ వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం ఫిబ్రవరి 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి గుంతకల్ వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు వినతి పత్రాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి వైయస్ఆర్సీపీ ఆందోళన ఇప్పటి వరకు రూ.3900 కోట్ల ఫీజులు, స్కాలర్షిప్స్ బకాయి .ఫీజులు చెల్లించక పోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు విద్యార్థులను నానా ఇక్కట్లకు గురి చేస్తున్న విద్యా సంస్థలు విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం దీన్ని వైయస్సార్సీపీ ఏ మాత్రం సహించబోదు. పిల్లలకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాడుతుందని నైరుతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో, మైమూన్ , వైఎస్ఆర్సీపీ కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,వైఎస్ఆర్సీపీ అనుభంద సంఘాల నాయకులు, వైఎస్ఆర్సీపీ విద్యార్థి నాయకులు,వార్డ్ ఇన్చార్జిలు,మైనారిటీ నాయకులు,వైఎస్ఆర్సీపీ పట్టణ మరియు మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనడం జరిగింది.

## పాతపట్నం మాజీ ఎమ్మెల్యే భార్య తోట స్వర్ణమ్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..



**కొత్తూరు ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి న్యూస్** కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తోట తులసీదాస్ నాయుడు భార్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ తోట నంద కుమార్ తల్లి స్వర్ణలతకి ఆరోగ్యం బాగులేనందున, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొత్తూరు మండల నాయకులతో కలసి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తొందరగా కోలుకోవాలని ఆశించారు.

## జెడ్పీటీసీ బెండి గోవింద కుటుంబానికి పరామర్శ - ప్రగాఢ సానుభూతి తెలిపిన వైకాపా నేతలు



**ఆమదాలవలస ,ఫిబ్రవరి 1 :** ఆమదాలవలస జెడ్పీటీసీ బెండి గోవింద రావు సతీమణి, వంజంగి గ్రామ సర్పంచ్ బెండి సత్యవతి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన మండల వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు,ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీ రామమూర్తి , పలువురు వైకాపా నేతలు బెండి గోవింద రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జెడ్పీటీసీ గోవింద కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నేతలు



**ఆమదాలవలస , ఫిబ్రవరి 1 :** ఆమదాలవలస జెడ్పీటీసీ బెండి గోవింద రావు సతీమణి, వంజంగి గ్రామ సర్పంచ్ బెండి సత్యవతి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ , టిడిపి మండల అధ్యక్షుడు నూకరాజు, నారాయణపురం ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షులు సరఫల్ డిల్లేశ్వరరావు,పొందూరు మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, పలువురు టిడిపి నేతలు బెండి గోవింద రావు కుటుంబ సభ్యులను ను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వైన్ షాప్‌లలో దొంగతనానికి పాల్పడిన ముద్దాయిలు అరెస్ట్

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** గత నెల 28న అద్దంకి బల్లికురవ పోలీస్ స్టేషన్ ల పరిదిలలో వైన్ షాపులలో దొంగతనాలకు పాల్పడిన 7 గురు ముద్దాయిలను అద్దంకి పట్టణ పోలీసులు అరెస్ట్ చేసినారు. అరెస్ట్ కు సంబంధించిన వివరాలను శనివారం అద్దంకి పోలీస్ స్టేషన్ లో చీరాల డీఎస్పీ మోయిన్ వెల్లడించారు. వరాలలోకి వెళితే జనవరి 28న తెల్లవారు జామున 02:00 గంటలకు అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నామ్ హైవే ప్రక్కన గల మారుతీ వైన్ షాప్ వెనుక షట్టర్ అందులోని రూ. 2,37,630/- విలువ గల 685 మద్యం బాటిల్స్ ను, బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలో కొప్పెరపాడు గ్రామానికి దూరంగా వినుకొండ రోడ్ లో ఉన్న అంకమ్మ తల్లి వైన్ షాప్ వాచ్ మెన్ ను కొట్టి షాప్ తలుపులు పగలగొట్టి రూ. 17,760/- విలువ గల 96 మద్యం బాటిళు రూ. 20,000/- నగదు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఈ ఘటనలను సవాలుగా తీసుకున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ పర్యవేక్షణలో అద్దంకి సిఐ సుబ్బరాజు సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకొని సిసి కెమెరాల ఆధారంగా కేసును దర్యాప్తు నిర్వహించి శనివారం మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో అద్దంకి పట్టణంలో సింగరకొండ వద్ద ఉన్న 99 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద సిబ్బంది సహకారంతో 7 గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు ముద్దాయిల గత చరిత్ర నేరం చేసిన విధానం పరిశీలిస్తే ముద్దాయిలు అందరూ వినుకొండ పట్టణం చుట్టుపక్క ప్రాంతాలకు చెందినవారే. వీరు చెడు వ్యసనాలకు బానిసలై వారి అవసరాలకు జల్సాలకు డబ్బుల కోసం దొంగతనాలు చేస్తూ ఉంటారు. మందూరి శ్రీరామ్ అలియాస్ శాస్త్రి, తూమాటి చరణ్ ఇద్దరు వినుకొండ పట్టణంలో ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి జల్సాలకు డబ్బులు, మద్యం కోసం వైన్ షాప్ లలో దొంగతనాలు చేయ్యాలనుకున్నారు. వినుకొండ పట్టణంలో, చుట్టుపక్క గ్రామాలలో దొంగతనాలకు పాల్పడితే దొరికిపోతామనే ఉద్దేశంతో గ్రామాలకు దూరంగా రోడ్డు ప్రక్కన ఉండే మద్యం షాప్ లలో దొంగతనం చెయ్యాలని పథకం పన్నారు. వీరితో పాటు ఆటోలు నడుపుకుంటు చెడు వ్యసనాలకు బానిసలైన



సిద్దాబత్తుల రామసాయి, పోలా వెంకట రెడ్డి, నక్కా లక్ష్మణ్ రావు అలియాస్ లక్కి, షేక్ చిన్న ఫరీద్ బాషా అలియాస్ పండు, వేముల నాగరాజు లను వారితోపాటు కలుపుకొన్నారు. వీరు అందరు కలిసి జనవరి 27న రాత్రి 10:00 గంటలకు శ్రీరామ్ కు చెందిన %ూ్రా 07 జదీ% 3636 ఎటియోస్ కారులో వినుకొండ నుండి బల్లికురవ మీదుగా అద్దంకి వైపు కు రోడ్ ప్రక్కల షాపులను గమనించుకుంటూ వెళ్లారు జనవరి 28న తెల్లవారు జామున 02:00 గంటలకు అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నామ్ హైవే ప్రక్కన గల మారుతీ వైన్ షాప్ వద్దకు చేరుకొని వెనుక షట్టర్ గడ్డపారతో పగలకొట్టి అందులోని రూ. 2,37,630/- విలువ గల 685 మద్యం బాటిల్స్ ను దొంగలించి వాటిని కారులో పెట్టుకొని వెళుతూ బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలో కొప్పెరపాడు గ్రామానికి దూరంగా వినుకొండ రోడ్ లో అంకమ్మ తల్లి వైన్ షాప్ వద్ద ఆగి కాపలాగా ఉన్న శామ్యూల్ తో గొడవ పెట్టుకొని అతడి ఫోన్ లక్కొనడంతో అతడు అక్కడ నుండి పారిపోయాడు. షాప్ తలుపులు పగలగొట్టి లోపాలకి వెళ్లి రూ. 20,000/- నగదు, 96 మద్యం బాటిళ్లు దొంగిలించారు. పోలీస్ అధికారులు ముద్దాయిల వద్ద నుండి అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసుకు సంబంధించి రూ. 1,31,370/- విలువ గల 337 మద్యం బాటిళ్లు, బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసుకు సంబంధించి రూ. 17,660/- విలువ గల 96 మద్యం బాటిళ్లు, మొబైల్ ఫోన్, రూ. 10,000/- నగదు మొత్తం రెండు కేసులలో కలిపి రూ. 1,59,130/- విలువ గల దొంగిలించిన సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటితో పాటు నేరానికి ఉపయోగించిన %ూ్రా 07జదీ%3636 నెంబర్ గల ఎటియోస్ కారు, గడ్డ పార సీజ్ చెయ్యడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన అద్దంకి పట్టణ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు వారి స్టేషన్ పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీతోపాటు అందరికీ సీఐ సుబ్బరాజు అద్దంకి ఎస్ఐలు పాల్గొన్నారు

# ముగిసిన తెలంగాణ రాష్ట్ర పోలీసు క్రీడా పోటీలు

**క్రీడల ముగింపు కార్యక్రమానికి**
**ముఖ్యఅతిథిగా హాజరైన డిజిపి డాక్టర్. జితేందర్**

కరీంనగర్ : ఆదునీకరించిన కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు కరీంనగర్ పోలీసు కమిషనర్ పరేడ్ గ్రౌండ్ నందు శనివారం నాడు ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ హాజరయ్యారు. ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సాయుధ బాల గౌరవ వందనం సమర్పించారు. ఇటీవలే ఆధునికరించిన పరేడ్ గ్రౌండ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్. జితేందర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ విధంగా మాట్లాడారు. ఇటీవల పోలీసు పరంగా జాతీయస్థాయిలో జరిపిన ఒక సర్వే ప్రకారం జాతియ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు ముందంజలో ఉన్నారు. అంతేకాకుండా ఇటీవలే జరిగిన ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ పోటీలందు తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారన్నారు. రానున్న రోజుల్లో కూడా జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అందుకు గాను జాతీయస్థాయిలో క్రీడల్లో పోటీపడి, తెలంగాణ రాష్ట్ర పోలీసులు పదమస్థానం సాధించేలా కృషి చేయాలన్నారు. ఇకమీదట ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంత ఎక్కువ సంఖ్యలో పోలీసు క్రీడాకారులు పోటీల్లో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను క్రీడాకారుల అందరిని అభినందించారు. క్రీడాకారులను ఉద్దేశించి క్రీడల్లో పాల్గొంటే వారి వారి బలాలు బలహీనతలు తెలుస్తాయని, రానున్న రోజుల్లో వాటిని అధిగమించి మరింత విజయం చేకూరేలా కృషి చేస్తారని తెలిపారు. ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇంత అద్భుతంగా మూడవ రాష్ట్రస్థాయి తెలంగాణ పోలీసుల క్రీడా పోటీలు నిర్వహించినందుకు గాను , ఐజిపి. స్పోర్ట్స్ తెలంగాణ రమేష్, క్రీడా పోటీలు నిర్వహించేందుకు అవసరమైన అన్నిరకాల వసతులను అతి తక్కువ సమయంలో ఏర్పాట్లు పూర్తి చేసినందుకు గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి వారి సిబ్బందిని రాష్ట్ర డిజిపి ప్రత్యేకంగా అభినందించారు. ఐజిపి స్పోర్ట్స్ తెలంగాణ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఏడున్నర సంవత్సరాల విరామ అనంతరం డీజీపీ చొరవతో ఈ క్రీడా పోటీలు నిర్వహించుకున్నామన్నారు. తెలంగాణ పోలీసు క్రీడా విభాగం కొరకు ఒక నూతన చిహ్నం మరియు పతాకాన్ని రూపొందించి ఆవిష్కరించారన్నారు. ఈ చిహ్నంలో చురుకుదనం, నిజాయితీ, సంఘీ భావం, అని కలదు అన్నారు. పోలీసులు నిత్యం సమాజంతో



అవినాభావ సంబంధం కలిగి ఉంటారని ప్రజలకు ఏ చిన్న సమస్య తలెత్తిన పోలీసులకే ఆశ్రయిస్తారని, విధి నిర్వహణలో తీరిక లేకుండా పనిచేస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న పోలీసులకు, ఉత్తేజపరచి, ఉల్లాస భరితులను చేసి మరింత ఉత్సాహంగా పనిచేసేలా పోలీసులకు క్రీడా విభాగం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు మూడోసారి నిర్వహించుకున్నామన్నారు. ఈ పోటీల్లో 2380 మంది క్రీడాకారులు పాల్గొనగా, అందులో 296 మంది మహిళలు కాగా, 12 మంది ఐపీఎస్ అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో పోలీసులందరిలో ఒక శాతం మాత్రమే క్రీడల్లో పాల్గొనేవారు అని ఈసారికి డిజిపి గారి చొరవతో మూడు శాతానికి శాతానికి పెరిగిందన్నారు. ఈసారి నిర్వహించిన 28 క్రీడాంశాల పోటీల్లో మొత్తం 236 బంగారు పతకాలు, 236 వెండి పథకాలు, 396 కాంస్య పతకాలను వివిధ విభాగాలు, ఉపవిభాగాలలో క్రీడాకారులు గెలుచుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు విభాగంలో క్రీడల్లో ఆసక్తి ఉన్నవారందరినీ సమీకరించి క్రీడా పోటీలు నిర్వహించినందుకు రాష్ట్ర డీజీపీ కి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో రాణించేలా పోటీలకు ముందస్తు మూడు నెలల పాటు క్రీడాకారులకు శిక్షణ చర్యలు చేపట్టనున్నామని డిజిపి తెలిపారన్నారు. రాత్రులు సైతం క్రీడలు నిర్వహించుకునేలా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు, ఒకే గ్రౌండ్ నందు పలు క్రీడా పోటీలు నిర్వహించుకునేలా గ్రౌండ్ ను తీర్చిదిద్ది నందుక సీపీ ని అభినదించారు. 28 క్రీడాంశాలకు సంబంధించి 12 మైదానాలు, వేదికలను అతి తక్కువ సమయంలో ఏర్పాటు చేసినందుకు గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతిని మరియు వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఎంపైర్లు, రిఫరీల చాలా అద్భుతంగా క్రీడా పోటీలు నిర్వహించారు అన్నారు. రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొని కంటే మెరుగైన పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్ర పోలీసు గౌరవాన్ని పెంచాలని క్రీడాకారులను కోరారు. ఈ సందర్భంగా ఐజిపి మల్టీజోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఏర్పాటు అనంతరం గతంలో జరిగిన రెండు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకంటే ఈసారి నిర్వహించిన మూడవ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడా పోటీలు మరింత ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహించుకునేలా తీసుకోవాలని డీజీపీని కోరారు. విశేష కృషి చేసి ఈ పోటీలను విజయవంతం చేసినందుకు గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతిని ప్రత్యేకంగా అభినందించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ అధికారుల మద్దతు మరియు కింది స్థాయి అధికారుల కృషి ఫలితంగానే ఈ క్రీడా పోటీలు నిర్వహించుటకు సాధ్యమైందన్నారు. అధికారులంతా ప్రత్యేకంగా అభినందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, అధికారులు తెలిపిన అభినందనలన్నీ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అధికారులు మరియు సిబ్బందికి అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో ఐజిపి రమేష్ రెడ్డి ఐజిపి, మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి, కోఆర్డినేషన్ డీఐజీ గజరావు భూపాల్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి కరీంనగర్ రూరల్ ఏసిపి ఏఎస్పి శుభం ప్రకాష్, ప్రొబెషనరీ వసుంధర, కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు మరియు సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల నియోజకవర్గంలోని మున్సిపల్ హై స్కూల్ దగ్గర ఉన్న బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే తో కలిసి కూటమి నాయకులు జనసేన సమన్వయకర్త శివన్నారాయణ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సురేష్ అధ్యక్షుడు ధనరాజు కార్యదర్శి రాఘవేంద్ర కార్యవర్గ సభ్యులు కరీం దాసు మేధా శ్రీనివాసరావు గౌరవ సలహాదారు ఉప్పాల శ్రీనివాసరావు తదితరులు కలిసి వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అడిగిన శాశ్వత భవనానికి ఐదు సంవత్సరాల పదవి కాలంలో సహకరిస్తానని చెప్పారు ప్రస్తుతం అసోసియేషన్ కార్యకలాపాలు సాగిస్తున్న భవనానికి వేగేశన ఫౌండేషన్ తరపున కార్యాలయాన్ని పునర్నిర్మాణం చేసి కొత్త హంగులతో నిర్మిస్తానని చెప్పారు ఇప్పుడున్న కార్యాలయానికి అద్దె కూడా తానే చెల్లిస్తానని ఎమ్మెల్యే తన దాతృత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెస్ సాఫ్ట్వేర్ ఇన్స్టిట్యూట్ కి సంబంధించిన ప్రోప్రేటర్ శేషు కృష్ణ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయానికి కంప్యూటర్ ని బహుకరించడానికి తెచ్చారు ఆ కంప్యూటర్ ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అధ్యక్షులకు కార్యవర్గ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు ఉపాధ్యక్షులు పమిడి భాస్కరరావు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపాల శ్రీనివాసరావు ముక్కాల సాంబశివరావు జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు మార్పు ఆనంద్ కోటిపల్లి మురళి చీమల దీన్నే నారాయణ శీలం సాగర్ రెడ్డి సుబ్బారావు జి నాగేశ్వరరావు కూటమి నాయకులు ఆంధ్రయ్య పల్లం సరోజినీ దగ్గుమల్లి రాణి ఆడే ఝాన్సీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణకు మొండిచెయ్యి : హరీష్ రావు

**సిద్దిపేట :** కేంద్ర బడ్జెట్ పై మాజీ ఆర్థికమంత్రి హరీష్ రావు స్పందించారు.దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కానీ దేశమంటే కొన్ని రాష్ట్రాలు కాదోయ్ దేశమంటే 28 రాష్ట్రాలోయ్ అన్న సంగతి గుర్తుపెట్టుకోవాలి. కేంద్ర బడ్జెట్ తుంగలో తొక్కేలా ఉంది. దేశానికి 5.1 జీడీపీ ఇచ్చి దేశాన్ని తెలంగాణ పోషిస్తుంది. కానీ పోయినసారి ఆంధ్రకు, ఈసారి బీహార్ కి బడ్జెట్ లో పెద్దపీట వేసి తెలంగాణకి మొండిచేయి చూపారు. బడేభాయ్ అని ప్రధాని మోడీని సీఎం రేవంత్ మెచ్చుకుంటున్నారు. కానీ బడేభాయ్ ఈ చోటే భాయ్ ని పట్టించుకోవడం లేదు. ముప్పై సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ 30 రూపాయలు కూడా రాష్ట్రానికి తేలేదు. కాంగ్రెస్ ఎంపీలు 8 మంది, బీజేపీ ఎంపీలు 8 మంది కలిసి రాష్ట్రానికి గుండు సున్నా తెచ్చారు.

## ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ -చీఎ విజయవంతం.

**కమిషనరేట్ లో 88 మంది బాలలకు విముక్తి..**

**గోదావరిఖని :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమిషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-చీఎ కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం గా ముగిసిందని రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమిషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో ×కమిషనరేట్ పరిదిలో 88 మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-11, బాలికలు - 03 మొత్తం మంది - 14, మరియు 02 కేసులు నమోదు చేసి 04 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినది. మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-55, బాలికలు - 19 మొత్తం మంది-74 మంది మరియు 01 కేసు నమోదు చేసి 02 బాలకార్మికులని బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పి.ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన ఒకరోజు దీక్షలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి మిట్టు నాయక్, మోహన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ హనీయా నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 12 కొట్ల జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# ఎకరాకు 5క్వింటాళ్ల వరకు కంది కొనుగోళ్లు చేయండి





- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- రాచానపల్లిలో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సునీత
- 2.5క్వింటాళ్ళు మాత్రమే కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన రైతులు
- వ్యవసాయశాఖ మంత్రితో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురం ఫిబ్రవరి 1:** చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులు సంక్షేమమే లక్ష్యంగా రైతుల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తున్నదనికరవు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులు పండించిన కంది పంటను మొత్తం కొనుగోళ్లు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని రాచనపల్లిలో కంది కొనుగోళ్లను ఆమె ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కంది పంట విక్రయించడానికి వచ్చిన రైతులు, అధికారులతో ఆమె మాట్లాడారు. ఈసారి అకాల వర్షాలు, చలి ప్రభావం వెంటాడినా కంది పంటను పండించామని రైతులన్నారు. అయితే ఎకరాకు ఐదు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని.. కానీ ప్రభుత్వం కేవలం రెండున్నర క్వింటాళ్లు మాత్రమే కొనుగోళ్లు చేస్తోందన్నారు. దీనిపై ఎమ్మెల్యే సునీత వెంటనే స్పందించారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఫోన్ చేసి కంది కొనుగోళ్లకుసంబంధించిన అంశాల గురించి మాట్లాడారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో ఈసారి వేరుశెనగ పంట కూడా దెబ్బతిందన్నారు. తీవ్ర ప్రతికూల పరిస్థితులున్నప్పటికీ కంది పంటను పండించారన్నారు. ప్రభుత్వం కంది కొనుగోళ్ల పై హర్షం వ్యక్తం చేసినప్పటికీ.. పూర్తిస్థాయిలో పంట కొనుగోలు చేయకపోతే.. తాము ఎక్కడికి వెళ్లి అమ్ముకోవాలన్న ఆవేదన వారిలో ఉందన్నారు. అందుకే ప్రభుత్వం ఎకరాకు ఐదు క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి



అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వ్యవసాయశాఖ మంత్రి హామీ ఇచ్చారని.. త్వరలోనే సానుకూలమైన నిర్ణయం ఉంటుందన్నారు. అధికారులు కూడాదీనిపై ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా ప్రభుత్వం ఇస్తోందన్నారు. రైతులెవరూ దళారీల చేతిలో పడి మోసపోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు....

# తిరుమలలో టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడుఆకస్మిక తనిఖీలు

**తిరుమల ఫిబ్రవరి 1:** తిరుమలలోని బూందీపోటు, పరకామణి భవనంలో శనివారం టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా పరకామణి భవనాన్ని పరిశీలించిన ఆయన ?నాణేలు, నోట్లు, బంగారు, వెండి, ఇతర కానుకల విభజన ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే సిబ్బందిని ఏవిధంగా తనిఖీ చేస్తారని ఆరా తీశారు. పరకామణి భవనంలో సిసి టివి నిఘా, భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బూందీపోటుకు చేరుకున్న చైర్మన్ బూందీ తయారీ, నెయ్యి టిన్ లు, పిండి మిక్సింగ్, కన్వేయర్ బెల్ట్ ద్వారా ముడి పదార్థాలను ఆలయంలోకి తరలించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోటు సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో పరిశుభ్రంగా భక్తిభావంతో ఉండాలని సూచించారు. పోటులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తతో ఉండాలని అధికారులను



ఆదేశించారు. అనంతరం లడ్డూ విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి పలువురు భక్తులతో మాట్లాడారు. లడ్డూ బరువును లడ్డూ కేంద్రంలో తూకం వేసి పరాశీలించారు. ఈ సందర్భంగా లడ్డూ కేంద్రంలో భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం శ్రీవారి ఆలయానికి చేరుకుని ఆలయంలోని లడ్డూ



పోటును పరిశీలించారు. అక్కడ లడ్డూ తయారు చేసే విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని ఇలాగే కొనసాగించాలని అధికారులకు సూచించారు.

## జాన్ పహాడ్ దర్గాలో మొక్కుబడి తీర్చుకున్న హాజీ గౌస్ దంపతులు



**కనిగిరి ఫిబ్రవరి 1 :**కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్ శ్రీమతి గుల్జార్ దంపతులు తెలంగాణలో ప్రసిద్ధి చెందిన జాన్ పహాడ్ లోని హజ్రత్ సయ్యద్ మొహినుద్దీన్ షహిద్, హజ్రత్ సయ్యద్ జాన్ పాక్ షహిద్ ల దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కుబడి తీర్చుకున్నారు. దర్గా ముజావర్లు ఖురాన్ కల్మాలతో ఆశీర్వచనాలు అందజేశారు. జాన్ పహాడ్ దర్గా మొక్కుకున్న కోరికలను తీర్చే దర్గాగా పేరొందిన దర్గా అని, జాన్ పహాడ్ దర్గా దర్శనం అన్ని శుభాలకు సంకేతం అని, ఇక్కడ కందోరి చేసినవారికి ధన లాభాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకం అని హాజీ గౌస్ తెలిపారు. షేక్ హజరత్, చాంద్ బేగం, సైఫ్, జాస్మిన్, షేక్ రహిమాన్, జరీనా, షేక్ ఖాదర్ మొహిద్దిన్, గులాబ్, మొహమ్మద్ సమియాన్ జాన్ పహాడ్ దర్గాలో దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్






**విజయవాడ ఫిబ్రవరి 1:** రాష్ట్ర పోలీస్ బాస్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తను పలువురు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు విజయవాడలోని మంగళగిరి కార్యాలయంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ఎస్పీలు డిఐజీలు ఇతర సీనియర్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా ని మంగళగిరి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నూతన డీజిపి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డీజీపీ హరీష్ కుమార్ గుప్తాని కలిసిన ఎస్పీ రత్న



**విజయవాడ ఫిబ్రవరి 1:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపీ గా పదవి బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న మంగళగిరిలోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్క అందజేసి అభినందనలు తెలిపారు. ఆమె వెంట ఇతర జిల్లాల ఎస్పీలు కూడా ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ

జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

**అనంతపురం, ఫిబ్రవరి 01 :** అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 39



వార్డు సచివాలయం పరిధిలోని అశోక్ నగర్ ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాల్గొన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మంజుల అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4,000 రూపాయలు మరియు దినేష్ అనే లబ్ధిదారుడికి దివ్యాంగుల పెన్షన్ కింద 6,000 రూపాయలు, ఇతర పెన్షన్లు జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందజేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ విజయ్ కుమార్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు

వాట్సప్ గవర్నెన్స్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం



**అనంతపురం ఫిబ్రవరి 1:** గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి సేవలు కావాలన్నా.. నెలలు తరబడి తిరగాల్సిన పరిస్థితి ఉండేదని.. కానీ ఇప్పుడు అరచేతిలోనే 161 సేవలు అందుబాటులోకి తెచ్చామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని రాణినగర్, పాతూరు బ్రహ్మంగారి గుడి వద్ద ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వాట్సప్ గవర్నెన్స్ తెచ్చినందుకు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ అన్నది దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. చిన్న సర్టిఫికెట్ కావాలన్నా గతంలో కార్యాలయం చుట్టూ తిరిగేవారని ఇక ఆ అవసరం ఉండదన్నారు. కేవలం సెల్ ఫోన్ ఉంటే చాలని 161 సేవలు పొందవచ్చని దగ్గుపాటి వివరించారు. త్వరలో మరిన్ని సేవల్ని అందుబాటులోకి తెస్తామని. కేవలం ఒక వాట్సప్ ఫిర్యాదుతో సమస్యలు పరిష్కరించబడుతాయన్నారు. దీనిపై రాష్ట్ర స్థాయి నుంచే మానటరింగ్ ఉంటుందని నిర్లక్ష్యానికి తావులేదన్నారు. పైగా ఈ విధానం ద్వారా వచ్చే సర్టిఫికెట్లలో మోసాలకు తావు లేకుండా క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందన్నారు. గత ఐదేళ్లలో గాడి తప్పిన వ్యవస్థను సరి చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సేఫ్టీగా గమ్యం చేరండిలి
జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం ఫిబ్రవరి 1:** అనంతపురం జిల్లాలోని ప్రతి ఒక్కరూహెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని...ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సేఫ్టీగా ప్రయాణం చేయాలని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ప్రమాద ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని తెలియజేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని కోరారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. హెల్మెట్ ధరించని వారిపై MV Act ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు.

**గత నెలలో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు :**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత నెలలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీపీ జగదీష్ అన్నారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 16,119 కేసులు నమోదు చేశారు. రూ. 33,36,985/- లు ఫైన్స్ వేశారులి బహిరంగ ప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై 310 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 1425 కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు వ్యాపార సముదాయ ప్రాంతాలలో సంచరిస్తున్న 2981 మందిని చెక్ చేశామని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు ప్రజలందరూ పోలీస్ శాఖ సహకరించాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు

## ధర్మవరం లో మార్కండేయ జయంతి వేడుకలు

**ధర్మవరం ఫిబ్రవరి 1:** మార్కండేయ జయంతి సందర్భంగా ధర్మవరం పద్మ శాలి సంఘం వారు శనివారం సేవా కార్యక్రమం చేపట్టారు. ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో వృద్ధులకు పాలు బ్రెడ్ పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో పద్మ శాలి సంఘం అధ్యక్షులు పుత్తా రుద్రయ్య,జింకా నాగభూషణం, మెటికల బాల కుళ్లాయప్ప వడుకుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణం లోని శ్రీ మార్కండేయ ఆలయం లో ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పాలు,బ్రెడ్ అందజేశారు.ప్రతీ ఏటా సేవా కార్యక్రమం చెప్పడతామని వారు పేర్కొన్నారు.అదేవిధంగా అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు.



# ఈ లక్షణాలు అల్సర్‌కు కారణమే



అల్సర్ గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. అల్సర్ చాలా మందికి తెలిసే ఉంటుంది. అల్సర్‌ని ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోకపోతే.. ప్రాణాలికే ప్రమాదమని ఆరోగ్య నిపుణులే చెబుతారు. అల్సర్‌ని ముందుగానే గుర్తించడానికి ఈ లక్షణాలు చక్కగా సహాయ పడతాయి. ఈ మధ్య కాలంలో అనేక అనారోగ్య సమస్యలు అనేవి బాగా ఎక్కువైపోయాయి. ఎక్కువగా జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అల్సర్‌తో ఎక్కువగా బాధ పడుతున్నారు. అల్సర్ కారణంగా పేగులు, పొట్టపై ఎక్కువగా ఇబ్బంది పడుతుంది.అల్సర్ కారణంగా పొట్టలో, పేగులపై గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. ఇది బాగా పెరిగితే.. క్యాన్సర్‌కు కారణం అవుతుంది. అల్సర్ వచ్చే ముందు కొన్ని రకాల లక్షణాలు అనేవి కనిపిస్తాయి. వాటితో వెంటనే అలెర్ట్ అయి.. ముందుగానే జాగ్రత్త పడొచ్చు.కడుపులో ఎక్కువగా చికాకుగా అనిపించడం, కడుపులో నొప్పి రావడం, ఉబ్బరం, కొంచెం ఆహారం తిన్నాక కడుపు నిండిన అనుభూతిగా ఉండటం, ఏదో గందర గోళంగా అనిపించడం వంటివి అల్సర్‌కు లక్షణాలుగా చెబుతారు. అలాగే గుండెలో ఎక్కువగా మంట, చికాకు, వికారం, వాంతులు అనిపించడం, నల్లగా మల విసర్జన అవడం, ఊపిరి సరిగా అందకపోవడం, మూర్ఛ, తీవ్రంగా అసలట, ఉన్నట్టుండి వెయిట్ లాస్ అవడం, ఆకలి లేకపోవడం.. ఈ లక్షణాలు కనిపిస్తే లేట్ చేయకండి. అల్సర్ అనేది చాలా తీవ్రమైనది. కాబట్టి ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం లేదంటే పరిస్థితి తీవ్రమై.. రక్త స్రావం అవ్వడం, మలంలో రక్తం పడటం, పేగులకు రంధ్రాలు పడినా ఇబ్బందులు తప్పవు

# ఉప్పు విషంతో సమానమా!




ఉప్పు పెను ముప్పుగా మారుతోంది.. ఎన్నో సమస్యలకు, జబ్బులకు కారణమవుతుంది.. అందుకే.. ఉప్పు విషంతో సమానమని.. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉప్పు విషయంలో కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది.. ఉప్పు ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతిస్తుంది..? ఉప్పు పెను ముప్పుగా మారుతోంది.. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్యంపరంగా చాలా సమస్యలను ఎదుర్కొవాల్సి ఉంటుంది.. ఒక్కోసారి ప్రాణాంతకం కూడా కావొచ్చు.. ఉప్పు అధికంగా తినడం వల్ల హైబీపీ, గుండె జబ్బుల నుంచి చర్మ సమస్యల వరకు ఎన్నో జబ్బుల ప్రమాదం పెరుగుతుంది.. ఈ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. సోడియం ఉప్పును తక్కువగా తినాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ విజ్ఞప్తి చేసింది. ఆహారంలో సాధారణ టేబుల్ సాల్ట్ కాకుండా పొటాషియం ఉన్న తక్కువ సోడియం సాల్ట్ వాడాలని చెబుతోంది. ఈ సిఫార్సు పెద్దలు, ఆరోగ్యకరమైన వ్యక్తుల కోసం మాత్రమేనని.. గర్భిణులు, పిల్లలు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు సాధారణ ఉప్పునే తినాలని సూచించింది.. వారు తక్కువ సోడియం ఉప్పు తినకూడదు. ఉప్పు ఎక్కువ గాని, తక్కువ గాని వాడకూడదు. ఇలా చేస్తే.. లోబీపీ.. హైబీపీ (బ్లడ్ ప్రెజర్) సమస్యను ఎదుర్కొవాల్సి ఉంటుంది.. ఇది సమతుల్య పరిమాణంలో తీసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఒక వ్యక్తి రోజుకు 5 గ్రాముల ఉప్పు తినాలి.. కానీ భారతీయులు సగటున రోజుకు 10 గ్రాముల ఉప్పు తింటారు. అదనపు ఉప్పు తీసుకోవడం వల్ల శరీరంలో సోడియం పరిమాణం పెరుగుతుంది.. ఇది అనేక శారీరక సమస్యలను కలిగిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సులను పాటించాలని భారత ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాలు భారతీయులకు మరింత ఉపయోగకరంగా ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే భారతీయులకు ఉప్పు విడిగా తినే అలవాటు ఉంది. భారతీయులు చాలామంది తినే ముందు ఉప్పు డబ్బాతో టేబుల్ వద్ద కూర్చుంటారు.. సరిపోలేదంటూ ఆహారంలో ఉప్పు చల్లుకుని.. ఎక్కువగా తింటారు.. అటువంటి పరిస్థితిలో, ఆరోగ్య సంస్థ ఈ నిర్ణయం భారతీయులకు ముఖ్యమైనదని.. ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు.

# కివి పండు కాదు అమృతం!



ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో కివి పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ ఇ, ఫోలేట్, పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండును రోజుకొక్కటి తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కివీ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది పోషకాల గని. కివీ పండులో విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ ఇ, ఫోలేట్, పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. వీటితోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కివీ పండ్లను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం.. కివీ పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడటానికి సహాయపడుతుంది. అంతే కాకుండా కివీ పండులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. ఈ పండ్లలో ఉండే పీచు, యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. కివీ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా ఈ పండులో ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. కివీ పండులోని న్యూరోట్రాన్స్మిటర్ సెరోటోనిన్ నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం కివీ పండు తినడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. నిద్రలేమి ఇది మంచి ఎంపిక. కివీ పండులోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు.. ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. కివీ పండు తినడం వల్ల శ్వాసకోస సమస్యలు, దగ్గు తగ్గిస్తుంది. కివీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, ఇతర ఫైటోకెమికల్స్ కూడా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివీ పండ్లను తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. కివీ పండులో కేలరీలు తక్కువ, ఫైబర్ అధికంగా ఉంటుంది. బరువు తగ్గాలని లేదా అదే బరువును కొనసాగించాలని ప్రయత్నిస్తున్న వారికి ఇది మంచి ఆహారం.



# వ్యాధుల నివారణకు బేరీపండు రామబాణం!

పియర్ ఫ్రూట్, దీనినే బేరీపండు అని కూడా పిలుస్తారు. ఈ పండు రుచిని అందరూ ఇష్టపడతారు..కేవలం రుచిలో మాత్రమే కాదు.. ఈ పండులోని పోషకాలు ఆరోగ్యానికి దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పియర్ ఫ్రూట్‌గా లేదంటే, జ్యూస్ కూడా తీసుకొచ్చు. అయితే, పియర్‌ను తొక్కతో సహా తినేయటం వల్ల ఆరు రెట్లు ఎక్కువ పాలీఫెనాల్స్ ఉంటాయని చెప్పారు. ఫైబర్ అధికంగా ఉండే పియర్ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. బేరిని రోజూ తీసుకుంటే ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసుకుందాం. పియర్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలో సహాయపడుతుంది. మలబద్ధకంతో బాధపడుతుంటే, వారానికి రెండు మూడు సార్లు పియర్ ఫ్రూట్ లేదంటే జ్యూస్ తాగిన కూడా మంచిలి ఫలితాలు పొందుతారని చెబుతున్నారు. పియర్స్‌లో రాగి సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులోని పోషకాలు థైరాయిడ్ రోగులకు మేలు చేస్తాయి. విటమిన్-దీ3, విటమిన్-దీ6 బేరిలో తగినంత పరిమాణంలో ఉంటాయి. ఇది మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది. పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు క్రమం తప్పకుండా పియర్ ఫ్రూట్స్‌ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. ఈ పండు మలబద్ధకం, మధుమేహం సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పియర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒక పియర్‌లో 6 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది మీ రోజువారీ అవసరంలో 21 శాతం. పియర్‌లో పెక్టిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పియర్ యొక్క తొక్కలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండును పొట్టు తీయకుండా తినడం మంచిది.

# బిజినెస్

# చీప్‌గా దొరికే వస్తువులు ఇవే..

## మార్కెట్లలో ఆర్థిక సర్వే జోష్




ఆర్థిక సర్వే, బడ్జెట్ నేపథ్యంలో శుక్రవారం భారత స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టాయి. వీటికి తోడు అంతర్జాతీయ సానుకూల సంకేతాలు కలిసి రావడంతో బిఎస్ఇ సెన్సెక్స్ 740 పాయింట్లు లేదా 0.97 శాతం లాభంతో 77,500.57కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 258 పాయింట్లు లేదా 1.11 శాతం లాభపడి 23,508 వద్ద ముగిసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో జిడిపి 6.3-6.8 శాతంగా ఉండొచ్చనే అంచనాలు మార్కెట్లలో విశ్వాసాన్ని నింపాయి. మరోవైపు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో వృద్ధికి అవకాశం కల్పించే ప్రకటనలు ఉండొచ్చనే అంచనాల్లో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. డీప్‌సీక్ ఆందోళనల మధ్య నష్టాల్లో జారుకున్న ఐటి షేర్లు తిరిగి పుంజుకోవడంతో మార్కెట్లకు మద్దతు లభించింది. మరోవైపు ఆర్‌బిఐ వడ్డీ రేట్లను తగ్గించొచ్చనే అంచనాలు కలిసి వచ్చాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా, టైటాన్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఐటీసీ, హెచ్‌యూఎల్, మారుతీ సుజుకీ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉండగా.. ఐటిసి హోటల్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

## భారీగా తగ్గనున్న మందుల ధరలు



పార్లమెంట్‌లో కేంద్ర వార్షిక బడ్జెట్ 2025ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో మధ్య తరగతి వారితో పాటు ఖరీదైన వైద్య చికిత్సలో వాడే మందుల ధరలపై కీలక ప్రకనట చేశారు. క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 మందులను ప్రాథమిక కస్టమ్. బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 మందులను ప్రాథమిక కస్టమ్ డ్యూటీ నుంచి మినహాయించనున్నట్లు ఆమె వెల్లడించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దాని చికిత్స కోసం మందులు చౌకగా ఉంటాయి. దీంతో పాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్‌పై కస్టమ్ డ్యూటీని ఐదు శాతానికి తగ్గించనున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. కస్టమ్స్ సుంకం నుండి పూర్తిగా మినహాయించబడిన మందుల జాబితాలో 36 రకాల ప్రాణాలను రక్షించే మందులు ఉన్నాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మరో 37 మందులు, 13 కొత్త పేషెంట్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్‌లు (రోగులకు ఉచితంగా మందులు సరఫరా చేసేవి) ఉంటాయి. కస్టమ్స్ సుంకం నుండి పూర్తి మినహాయింపు ఉంటుంది.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. లోక్ సభలో బడ్జెట్ గురించి సుధీర్ఘ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్.. పేదలు, మధ్యతరగతి వర్గాల కోసం పలు సంస్కరణలకు నాంది పలుకుతున్నట్లు తెలిపారు. దీంతో పాటు.. భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. లోక్ సభలో బడ్జెట్ గురించి సుధీర్ఘ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్.. పేదలు, మధ్యతరగతి వర్గాల కోసం పలు సంస్కరణలకు నాంది పలుకుతున్నట్లు తెలిపారు. దీంతో పాటు.. భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దేశంలో కొత్తగా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమం తీసుకొస్తున్నట్లు నిర్మలాసీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా దేశంలో వెనుకబడిన వంద జిల్లాల్లో వ్యవసాయ రంగ ప్రోత్సాహానికి ఉపయోగపడుతుందని చెప్పారు. కోటి 70లక్షల మంది గ్రామీణ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు నిర్మలాసీతారామన్. పేదలు, యువత, రైతులు, మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు అదనపు నిధులు మంజూరుచేస్తామన్నారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా రూ.1.50 లక్షల కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు పెంచుతున్నట్లు తెలిపారు. బీమాలో %ఖీణ×% 74 శాతం




నుంచి 100 శాతానికి అనుమతి.. లక్ష ఇళ్ల నిర్మాణం కోసం రూ.15వేల కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రత్యక్ష, పరోక్ష పన్నులను ప్రకటించారు. అలాగే 56 మందులపై కస్టమ్ డ్యూటీని ప్రభుత్వం తగ్గించింది. టీవీలు కూడా ఖరీదైనవిగా మారతాయి. మొబైల్‌లు, కెమెరాలు చౌకగా మారనున్నాయి.

# టీడీఎస్.. వృద్ధులకు తగ్గింపు..

# అద్దెలపై వచ్చే ఆదాయంపై పెంపు

శనివారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ప్రసంగాన్ని పూర్తి చేశారు. పలు రంగాలకు కేటాయింపుల గురించి వెల్లడించారు. అలాగే ఆదాయపు పన్ను గురించి కీలక ప్రకటన చేశారు. మరోవైపు ట్యాక్స్ డిడక్షన్ సర్వీస్‌పై కూడా కీలక ప్రకటనలు చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. శనివారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ప్రసంగాన్ని పూర్తి చేశారు. పలు రంగాలకు కేటాయింపుల గురించి వెల్లడించారు. అలాగే ఆదాయపు పన్ను గురించి కీలక ప్రకటన చేశారు. మరోవైపు ట్యాక్స్ డిడక్షన్ సర్వీస్ పై కూడా కీలక ప్రకటనలు చేశారు. వచ్చే వారం ఆదాయపు పన్ను ప్రత్యేక బిల్లును తీసుకురాబోతున్నట్టు ప్రకటించారు. తాజా బడ్జెట్‌లో వృద్ధులకు నిర్మలమ్మ ఉపశమనం కలిగించారు. సీనియర్ సిటిజన్స్‌కు వడ్డీపై వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచారు. అయితే ఇళ్లు, గృహ సముదాయాలు లేదా ఇతర నిర్మాణాల ద్వారా వచ్చే ఆదాయంపై టీడీఎస్‌ను రూ.2.4 లక్షల నుంచి ఏకంగా రూ.6 లక్షలకు పెంచారు. అలాగే ఐటీ రిటర్నుల గడువును కూడా పెంచారు. ఏదైనా మదింపు సంవత్సరానికి అప్డేటెడ్ రిటర్నులు సమర్పించడానికి ప్రస్తుతం ఉన్న రెండేళ్ల కాల పరిమితిని నాలుగేళ్లకు పెంచారు. పార్లమెంట్‌లో వచ్చే వారం ఆదాయపు పన్ను ప్రత్యేక బిల్లును తీసుకురాబోతున్నట్టు ప్రకటించారు. ఆ బిల్లు ఆదాయపు పన్ను విదానాన్ని మరింత సులభతరం చేస్తుందని తెలిపారు. ప్రస్తుత ఆదాయపు పన్ను విధానంలోని నిబంధనలను సగానికి తగ్గించబోతున్నారు.



# అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో

# చరిత్ర సృష్టించిన లేడీ జడేజా

2025 మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరినప్పటి నుండి, లెఫ్ట్-ఆర్మ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించింది. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్లను కుదిపేసిన ఆమె, భవిష్యత్తులో భారత మహిళా క్రికెట్‌కు కీలక ఆటగాళ్లలో ఒకరిగా నిలిచే అవకాశముంది. వైష్ణవి శర్మ తన అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో అరంగేట్రం చేసిన రోజే చరిత్ర సృష్టించింది. మలేషియాపై తన తొలి మ్యాచ్‌లోనే 5 వికెట్లు తీసి, హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయ స్పిన్నర్‌గా నిలిచింది. ఆమె బౌలింగ్‌కు ప్రత్యర్థి జట్టు నిలవలేకపోయింది. భారత కెప్టెన్ నికి ప్రసాద్ తన ఆటను ప్రశంసిస్తూ, “ఆమె దేశం కోసం తొలి మ్యాచ్‌లోనే అద్భుతంగా రాణించింది,” అని తెలిపారు. వైష్ణవి ప్రతిభ కొత్తేమీ కాదు. 2022లో జరిగిన మహిళల అండర్-19 టీ20 ట్రోఫీ ఫైనల్‌లో ఆమె తన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు కర్ణాటకను ఓడించేందుకు కీలక పాత్ర పోషించింది. నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో ఆమె 2 వికెట్లు తీసి, 50% డాట్ బాల్స్ వేయడం ద్వారా తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది.


2022 అండర్-19 టోర్నమెంట్‌లో ఆమె 23 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. తన అద్భుత ప్రదర్శనకు గాను, %దీజజ×% ఆమెను ‘జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ %-% ఉత్తమ మహిళా క్రికెటర్ (జూనియర్ డొమెస్టిక్)’ అవార్డుతో సత్కరించింది.



2023లో, అండర్-19 టీ20 ట్రోఫీలో కర్ణాటకతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వైష్ణవి తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. ఆమె 4 ఓవర్లలో మెయిడిన్ బౌలింగ్ చేస్తూ కర్ణాటక కెప్టెన్ నికి ప్రసాద్ వికెట్‌ను కూల్చింది. మిజోరామ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ, 22 డాట్ బాల్స్ వేయడంతో పాటు, కేవలం 2 పరుగులకే 2 వికెట్లు తీసింది. 2025 అండర్-19 టీ20 ప్రపంచకప్‌లోనూ వైష్ణవి అదే విధంగా కొనసాగింది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో ఆమె 15 వికెట్లు తీసి, అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచింది. మలేషియాపై 5 వికెట్లు తీసిన తర్వాత, సూపర్ సిక్స్‌ల్లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో 3-15తో రాణించింది, ఇంగ్లండ్‌తో సెమీ ఫైనల్‌లో తన అద్భుత బౌలింగ్‌తో 3 వికెట్లు తీయడంతో, భారత్ తేలికగా విజయం సాధించింది. సెమీఫైనల్‌లో ఆమె షార్లెట్ స్టబ్స్, ప్రిషా థానవాలా, షార్లెట్ లాంబెర్ట్‌లను వరుసగా ఔట్ చేస్తూ ఇంగ్లండ్‌ను కష్టాల్లో పడేసింది. ఒక్క ఆరు బంతుల వ్యవధిలోనే ఇంగ్లండ్ జట్టు 89/5 నుంచి 92/8కి పడిపోయింది. గ్వాలియర్‌కు చెందిన వైష్ణవి చిన్నతనం నుండి క్రికెట్‌పై ఆసక్తి చూపించింది. ఐదు సంవత్సరాల వయసులోనే తాన్సెన్ క్రికెట్ అకాడమీలో శిక్షణ ప్రారంభించింది. తన స్పిన్ బౌలింగ్‌లో వేగాన్ని, నియంత్రణను రవీంద్ర జడేజాను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసుకుంది. ఇప్పుడు, భారత జట్టు 2025 అండర్-19 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. టైటిల్‌ను కైవసం చేసుకునే క్రమంలో వైష్ణవి కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. వైష్ణవి శర్మ తన అసాధారణ ప్రతిభతో భారత మహిళల క్రికెట్‌లో కొత్త శకం ఆరంభించనుంది. ప్రపంచకప్‌లో తన అద్భుత ప్రదర్శనతో పాటు, గతంలోనూ దేశవాళీ క్రికెట్‌లో రాణించిన విధానం చూస్తే, భవిష్యత్తులో ఆమె భారత ప్రధాన స్పిన్నర్‌గా మారే అవకాశముంది. ఈ యువ స్పిన్నర్ భారత క్రికెట్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లనుందని అనడంలో సందేహమే లేదు.

## కంకషన్ సబ్ వివాదం..

## దూబే బదులు హర్షిత్ రాణా కరెక్టేనా?



భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ ముగిసిన తర్వాత కొత్త వివాదం తలెత్తింది. మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్ తీసుకున్న ఒక నిర్ణయం ఈ వివాదానికి కారణమైంది. పుణెలోని ఎంసీఏ మైదానం వేదికగా శుక్రవారం (జనవరి 31)న జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. అందుకు తగ్గట్టుగానే తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా హార్దిక్ పాండ్యా (53), శివమ్ దూబే (53) అర్ధ సెంచరీలతో రాణించారు. ఇంతలో 20వ ఓవర్ 5వ బంతి శివమ్ దూబే హెల్మెట్‌కు తగిలింది. అయితే ఆఖరి బంతిని ఎదుర్కొని దూబే ఇన్నింగ్స్ ముగించాడు. అయితే టీమ్ ఇండియా ఫీల్డింగ్ సమయంలో శివమ్ దూబే కొన్ని ఓవర్లు మాత్రమే మైదానంలో కనిపించాడు. బంతి గట్టిగా తగలడంతో నొప్పితో అతను మధ్యలోనే మైదానాన్ని విడిచిపెట్టాడు. దూబే వెళ్లిపోవడంతో భారత జట్టు కంకషన్ సబ్ స్టిట్యూబ్ ఆప్షన్ ద్వారా ప్రత్యామ్నాయంగా మరో ప్లేయర్ ను బరిలోకి దించాలని నిర్ణయించుకుంది. దీని ప్రకారం, మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్‌కు విజ్ఞప్తి చేసి, శివమ్ దూబే స్థానంలో హర్షిత్ రాణాను తీసుకున్నారు. అయితే మ్యాచ్ రిఫరీ తీసుకున్న ఈ నిర్ణయమే ఇప్పుడు వివాదానికి కారణమైంది.

ఐసీసీ నిబంధనలివే..

ఐసీసీ నిబంధనలు, కంకషన్ సబ్‌స్టిట్యూట్ ప్రొటోకాల్ ప్రకారం ఒకరికి బదులు మరొకరిని ఆడేందుకు అనుమతించొచ్చు. అయితే, బ్యాటర్ స్థానంలో బ్యాటర్.. లేదా బౌలర్ స్థానంలో బౌలర్.. లేదా ఆల్‌రౌండర్ స్థానంలో ఆల్‌రౌండర్‌కు అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో శివమ్ దూబే ఇప్పటికే బ్యాటింగ్ చేసినందున, మ్యాచ్ రిఫరీ అతని తదుపరి పాత్రను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో దూబే బౌలర్‌గా సేవలు అందించాల్సి రావడంతో మ్యాచ్ రిఫరీ హర్షిత్ రాణాను బౌలర్‌గా అనుమతించారు. అయితే హర్షిత్ రాణా ఎంపిక ఐసీసీ నిబంధనలకు విరుద్ధమన్న వాదనను ఇప్పుడు ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్, మాజీ ఆటగాళ్లు ముందుకు తెచ్చారు.

# స్పోర్ట్స్

## క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

## మరోసారి బ్యాట్ పట్టనున్న యువరాజ్ సింగ్



క్రికెట్ చరిత్రలో గొప్ప లెఫ్ట్-హ్యాండ్ బ్యాటర్లలో ఒకరిగా గుర్తింపు పొందిన యువరాజ్ సింగ్ త్వరలో ప్రారంభమయ్యే ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ తొలి సీజన్‌లో ఇండియా మాస్టర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 22 నుంచి మార్చి 16, 2025 వరకు జరగనుంది. యువరాజ్ సింగ్ పేరు వినగానే క్రికెట్ అభిమానులకు ఎన్నో గొప్ప జ్ఞాపకాలు గుర్తొస్తాయి. ముఖ్యంగా, 2007 %×జజ ు%20 వరల్డ్ కప్ లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లు బాదిన అదిరిపోయే ఇన్నింగ్స్, అలాగే 2011 వన్డే వరల్డ్ కప్లో భారత విజయానికి కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలుచుకున్న క్షణాలు అభిమానులకు చిరస్థాయిగా నిలిచిపోతాయి ఇంటర్నేషనల్ మాస్టర్ లీగ్ కు ప్రాతినిధ్యం వహించడం పై యువరాజ్ సింగ్ స్పందించాడు. “సచిన్ తెండూల్కర్ సహా నా పాత సహచరులతో మళ్లీ మైదానంలో అడుగుపెట్టడం ఒక గొప్ప అనుభూతి. ఈ టోర్నమెంట్ మన క్రికెట్ గోల్డెన్ యుగాన్ని గుర్తుచేస్తుంది. నన్ను ఆదరించిన క్రికెట్ అభిమానులకు మరిన్ని గొప్ప జ్ఞాపకాలు అందించేందుకు నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను’ అన్నాడు. దక్షిణాఫ్రికా మాస్టర్స్ జట్టుకు జె.పి. డుమిని, శ్రీలంక మాస్టర్స్ తరఫున ఉపుల్ తరంగ బరిలోకి దిగనున్నారు సౌత్ ఆఫ్రికా ఆటగాడు జేపీ డుమిని విషయానికి వస్తే.. క్లాసీ స్ట్రోక్‌ప్లే, అవసరమైనప్పుడు ఆఫ్ స్పిన్ బౌలింగ్‌తో జట్టుకు ఉపయోగపడిన ఈ ఆటగాడి ఖాతాలో 9,000కు పైగా అంతర్జాతీయ పరుగులు ఉన్నాయి. దక్షిణాఫ్రికా టీ20 జట్టు కెప్టెన్‌గా కూడా వ్యవహరించిన అతను ఈ టోర్నీలో పాల్గొనడంపై ఇలా స్పందించాడు. ‘దక్షిణాఫ్రికా మాస్టర్స్ తరఫున %×మీ%లో పాల్గొనడం నాకు గర్వకారణం. ప్రపంచ క్రికెట్ దిగ్గజాలతో కలిసి ఆడటం గొప్ప అనుభవంగా ఉంటుంది. అభిమానులకు ఉత్కంఠభరితమైన క్రికెట్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ’ అని చెప్పాడు. శ్రీలంక తరఫున 9,000ం అంతర్జాతీయ పరుగులు చేసిన ఓపెనర్ ఉపుల్ తరంగ, తన అద్భుతమైన బ్యాటింగ్‌తో కొత్త బంతిని ఎదుర్కొని జట్టుకు మెరుగైన ప్రారంభాన్ని అందించేవాడు. ‘%×మీ%లో శ్రీలంక మాస్టర్స్ తరఫున ఆడే అవకాశం రావడం ఆనందంగా ఉంది. పాత మిత్రులు, ప్రత్యర్థులతో మళ్లీ మైదానంలో అడుగుపెడతాం. అభిమానులకు గొప్ప ఆటను అందిస్తాం’ అని తెలిపాడు. ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ ఫిబ్రవరి 22, 2025 నుండి ప్రారంభమై, మార్చి 16, 2025 వరకు జరుగుతుంది. మ్యాచ్‌లు నవి ముంబై, రాజ్‌కోట్, రాయ్‌పూర్ మైదానాల్లో నిర్వహించనున్నారు. ఈ మ్యాచ్ లన్నీ కలర్స్ సినీ ప్లెక్స్ ఛానెల్ తో పాటు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ యాప్ లో స్ట్రీమింగ్ అవుతాయి. ప్రతిరోజు రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ లు ప్రారంభమవుతాయి.



# ఆ స్టార్ హీరోకు కూతురిగా, ప్రేయసిగా నటించిన కీర్తి సురేష్

సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో మహానటి సినిమాతు ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. చిన్నప్పుడు ఓ స్టార్ హీరోకు కూతురిగా నటించింది.ఆ తర్వాత కొన్నాళ్లకు అతడికే ప్రేయసిగా కనిపించింది. అగ్ర కథానాయికగా బిజీగా ఉన్న సమయంలో ఆ స్టార్ హీరో పిలిచి మరీ తనను అంకుల్ అని పిలవద్దని చెప్పారట. ఇంతకీ ఆ హీరో ఎవరో తెలుసా.. అతడే మలయాళీ నటుడు దిలీప్. 2002లో దిలీప్ హీరోగా నటించిన చిత్రం కుబేరన్. ఇందులో అతడు ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకుంటాడు. అందులో ఒకరు కీర్తి సురేష్. ఆ తర్వాత కొన్నాళ్లకు 2014లో వచ్చిన రింగ్ మాస్టర్ సినిమాలో దిలీప్ ప్రేయసిగా నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. దిలీప్ సరసన హీరోయిన్ గా నటించేందుకు ఎక్కువగా ఆలోచించలేదని.. చిన్నప్పటి నుంచి అతడిని చూస్తూనే ఉన్నానని.. అతడేమి మారలేదని.. ఇప్పటికీ అలాగే ఉన్నాడని తెలిపింది. రింగ్ మాస్టర్ మూవీలో తనే తన గర్ల్ ఫ్రెండ్ అని తెలియగానే పిలిచి మరీ ఓ మాట చెప్పారట. చిన్నప్పుడు అంకుల్ అని పిలిచేదానివి.. ఇప్పుడు అలా పిలవద్దు.. కావాలంటే చేట్ట (అన్నయ్య) అని పిలవమని చెప్పారట. దీంతో సరే చేట్ట అని పిలిచినట్లు గుర్తు చేసుకుంది.



# 59 ఏళ్ల వయసులో మూడో పెళ్లికి సిద్ధమైన స్టార్ హీరో?

బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది. కాగా, ఆమీర్ ఖాన్‌కు ఇప్పటికే రెండు వివాహాలైన విషయం తెలిసిందే. 1986లో రీనా దత్తాను ఆమీర్ పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఐరా ఖాన్, జునైద్ ఖాన్ ఉన్నారు. ఐరాకు ఇటీవలే పెళ్లైంది కూడా. ఇక రీనా దత్తా %-% ఆమీర్ జంట 2002లో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత 2005లో చిత్ర నిర్మాత అయిన కిరణ్‌రావును వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఆజాద్ ఉన్నాడు. ఆ పిల్లాడు సరోసగీ ద్వారా జన్మించాడు. అయితే, కిరణ్ రావుతో కూడా ఆమీర్ విడాకులు తీసుకున్నాడు. 15 ఏళ్ల వివాహ బంధానికి 2021లో ముగింపు పలికారు. ఈ క్రమంలోనే మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ 59 ఏళ్ల వయసులో ముచ్చటగా మూడో పెళ్లికి సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తోంది.

# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడే.!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ తో తారక్ సినిమా చేయబోతున్నాడు. ఎన్టీఆర్‌నీల్‌గా రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ ఈ నెలలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి రెండో వారం లేదా మూడో వారంలో షూటింగ్ మొదలు కాబోతున్నట్లు సమాచారం. ఈ మేజర్ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు పలువురు అగ్ర తారాలు షూటింగ్‌లో పాల్గోనబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తారక్ వార్ 2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ షూటింగ్ అనంతరం నీల్ ప్రాజెక్ట్ మీదా ఫోకస్ చేయనున్నాడు తారక్.



# అర్జున్ కపూర్ 'మేరే హస్బెండ్‌కి బీవీ' ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మేరే హస్బెండ్‌కి బీవీ' రకుల్‌ప్రీత్ సింగ్ భూమి పెడ్నేకర్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాను రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ నిర్మిస్తున్నాడు. ఫిబ్రవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. యూట్యూబ్‌లో అలరిస్తున్న ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి.



# 'తంగలాన్'కి అరుదైన అవకాశం

## అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో విక్రమ్ మూవీ

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com